REGD. No. M. 4793

గృహలక్ష్మి

15th June 1951



VOL. 20

GRIHALAKSHMI

No. 6

Price As. 6.

GRIHALAKSHMI

గృహలక్ష్మి

స్త్రీల ఆరోగ్యసౌభాగ్యములను పెంపొందించుట
కేర్పడిన సచిత్ర మాస పత్రిక

సంపాదకుడు :
డాక్టరు కే. యస్. కేసరి

సంపుటము ౨౦]   జూన్ 1951   [సంచిక ౬.



సాలుచందా మొదలగునవి

ఈ సచిత్రమాసపత్రిక సాలుచందా రు.4-8-0. అర్థసంవత్సరపు చందా రు.2-8-0. అంతకు తక్కువ కాలపరిమితి చందా పద్ధతిలేదు. విడికాపి ఆరు అణాలు. చందాదారులు ఏమాసమునుండియైన ప్రారంభము చేయవచ్చును. విడికాపీలు వలయువారు వాని విలువమేరకు తపాలాబిళ్లలు పంపవలయును వీ. పీ. పద్ధతి వ్యయమూలకము. బర్మాకు రేట్లు ప్రత్యేకము.

ప్రకటనలు

ముఖ్యముగా స్త్రీలకందీయవలసిన వస్తువులనుగూర్చి ప్రకటించుటకీపత్రిక ఎంతయు అనువైనది. ప్రకటన చార్జీలు ప్రతిమాసము ముందుగానే చెల్లింపవలయును. కాలుపుటకు తక్కువయైన ప్రకటనలు చేకొనజాలము. రేట్లకొఱకు వ్రాయునది.

వ్యాసములు వ్రాయువారికి

వ్యాసముల ముఖ్యాశయము స్త్రీజనాభ్యుదయమైయుండవలెను. అవి సంగ్రహముగ నున్న శీఘ్రి ప్రచురణకు వీలగును. ఒకేప్రక్క సిరాతో స్పష్టముగ తప్పులులేక వ్రాయవలెను. భాష గ్రాంధికముగాని, వ్యావహారికముగాని కావచ్చును; రెండును కలిపి వ్రాసిన అంగీకరింపబడవు. వ్యాసముల ప్రకటించుటలో సంపాదకులకు సర్వహక్కులు గలవు. ప్రకటింప నంగీకరింపబడినపుడు మాత్రము రచయితల కట్లు తెలుపబడును. విమర్శనార్థము పంపు గ్రంథములు రెండుప్రతులు పంపవలెను. రిప్లైకార్డు వ్రాసిననే బదులివ్వబడును.

సంచికలు చేరనిచో

సంచికలు చేరనిచో ఆయామాసములందు వెంటనే మాకు తెలుపవలయును. చిరునామామార్పును తెలుపకుండుటచే కాపీలు చేరనివారికి తిరుగ పంపజాలము. సంచికలు చేరనివారు తమతమ పోస్టాఫీసులలో కంప్లైంటును చేయునది.

చిరునామా మార్పు

చిరునామాయందు మార్పుఉండుచో ముందుగానే తెలుపవలయును. ఇట్లు తెలుపనిచో కాపీలు తిరుగ పంపజాలము.

ముఖ్యమైన గమనింపు

చందాదారులుగ చేర్చుకొనుమని వ్రాయు ఉత్తరములు, ఇతరమైన ఉత్తరములు మానేజరు, గృహలక్ష్మి, రాయపేట, మదరాసు అను చిరునామాకే వ్రాయవలయును. చెక్కులు, మనియార్డర్లు, పోస్టలు ఆర్డర్లు 'కేసరికుటీరం లిమిటెడ్' పేర పంపవలెను.


చెక్కులు మద్రాసు బ్యాంకులపైననే పంపవలెను.

విషయసూచిక

——(o)——



నీలాటి రేవులో



జయజయ గృహలక్ష్మి సఖి! జయజయ లలితాంధ్ర మధుర సారస్వతిమా!
జయజయ లలనా రత్నమ! జయజయ విద్యాప్రబోధ! జయకల్యాణీ!



ఎన్నికలు - స్త్రీలు

పరిష్కరించవలసిన స్త్రీలసమస్య లనేకమున్నవి. అందుకుగాను స్త్రీలు శాసన సభలలో ప్రవేశించడం ఎంతైనా అవసరం.

వయోజన ఓటింగు పద్ధతి కనుగుణ్యంగా ఎన్నికలలో బాధ్యత యినుమడించింది. స్త్రీల ప్రత్యేక నియోజకవర్గాలలోనేకాక యితర స్థానాలకు కూడ పోటీచేసి స్త్రీలునూ, ఉత్తమ ప్రతినిధులని రుజువుచేయవలసిన సమయం సమీపిస్తున్నది.

కాని యీసందర్భమున యోగ్యతలను మరువకూడదు. వాస్తవిక పరిస్థితులను అవగాహనము చేసికొనే సందర్భమున సంకుచిత తత్వాలుకాని, స్వార్థముకాని, బంధు జన ప్రేమకాని అడ్డురాకూడదు. స్వార్థరహితులు, విశాలదృష్టికలవారు, సమర్థులైన వారినే అభ్యర్థులుగా నిలుపవలెను; అట్టివారికే ఓటుయివ్వవలెను.

ఈనాడు కావలసింది అవసర సమస్యల పరిష్కారం. కూడు, గుడ్డ, వసతి ఆరోగ్య రక్షణ ఇవి అవసర సమస్యలు. కబుర్లతో కాలం వృధా పుచ్చకుండా ఓర్పు, సమర్థతలతో వానిని పరిష్కరించగల వారినే ప్రతినిధులుగా ఎన్నుకోవలెను.

ఆరోగ్యాభివృద్ధికి కల్తీలేని ఆహారం, యిప్పుడున్న వైద్యసహాయం చాలవు. గృహవసతులు చాల అసంతృప్తికరముగా నుండుటను చూస్తునే యున్నాము. ప్రజల అవసరాలుతీరి గ్రామాలు స్వయంపోషకంగా వర్ధిల్లుటకు కుటీరపరిశ్రమలు అభివృద్ధి కావలెను.

విద్యావిధానము మనదేశమున కనుగుణ్యముగా మార్పుచెందవలెను. ఉద్యోగాలు చేయదలచుకొనిన స్త్రీ పురుషుల చదువును, గృహనిర్వహణము, వ్యాపారము, వివిధ పరిశ్రమలను, వృత్తులను పూనుకొనదలచినవారి చదువును వేరుచేయవలెను. వివిధవిషయాలలో చక్కనిశిక్షణనిచ్చి సమర్థులుగా తయారుచేయవలెను.

ఇక స్త్రీల ప్రత్యేక సమస్యలున్నవి - మాతాశిశు సంరక్షణాలయములు, ఆరోగ్య సదనముల నిర్మాణము, వరకట్నాలకు స్వస్తి, లలితకళలకు ప్రోత్సాహము, స్త్రీలకు సంఘములోను, ప్రభుత్వ నిర్వహణలోను, ఉచితస్థానమును నిర్ణయించుట మొదలగునవి. ఈ సమస్యలను పరిష్కరించుటకు యోగ్యులను సమర్థులను, స్త్రీ పురుష విచక్షణ లేకుండా ప్రతినిధులుగ ఎన్నుకొనిననాడే దేశములోని పరిస్థితులు చక్కబడును. అట్టి అభ్యర్థులను ఎన్నుకొనడములో స్త్రీలు తమవిమర్శనాదృష్టిని వినియోగించుట ఎంతయు అవసరము.



శ్రీ వేమూరి విశ్వనాధశర్మగారి కుమారుని వివాహమహోత్సవమును గురించి గృహలక్ష్మి మాసపత్రికలో ప్రస్తావనచేసినది. వివాహమునకు స్వయముగా పోజాలక శ్రీ కేసరిగారీసందేశమును పంపిరి:

బ్రహ్మశ్రీ వేదమూర్తులయిన వేమూరి విశ్వనాధశర్మగారికి.

తమ వుత్తరము, మీవారు అంపిన రాధామాధవుల శ్రీనివాస కళ్యాణ మహోత్సవ పత్రిక అందినది. సంతసించితిని. కేసరికుటీరము గోల్డన్ జూబిలీ వెళ్లగానే బయలుదేరి తిరుచూరు వచ్చితిమి.

తమ కుమారుని వివాహవిషయము మీరు చెప్పినది జ్ఞాపకమున్నది.

నేనుకూడ గుంటూరుజిల్లా వాడనగుటయు, మా గ్రామమునకు చీరాల సమీపముగ నుండుటచేతను అచ్చటి వివాహములు, పండిత బృందములమధ్య నేనువచ్చి సంతోషాది శుభ సమయములలో పాల్గొనసందులకు నాకును కొరతగనేయున్నది. రాజాలనని మీకు తెలియనిదికాదు. శ్రీ రాధా మాధవుల (శ్రీనివాస) వధూవరులను భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యములొసగి బ్రోచుగాక.

గుంటూరుజిల్లాలో పూర్వము జరుగు వివాహ శుభ కార్యములలో భుజించు ప్రాతః కాల చద్దిఅన్నము బంతులు, అన్నముతోపాటు, గోంగూర, చింతకాయ పచ్చళ్లు, గుమ గుమ వాసనవచ్చు నూకలనెయ్యి జ్ఞాపకమునకు మాత్రమువచ్చి సంతోషించుచున్నాను.

నాగవల్లి రోజున సరససల్లాపములు, భోజన పంక్తులవెంట వరసలయిన వారల ఇస్తళ్ల ముందు దీపములు, పప్పు, పచ్చడిముద్దలతో సరసములు అప్పటికాలపు శుభకార్య ములలో జరుగుట యిప్పటికి జ్ఞాపకమున్నది. ఆనాడు జరిగిన అట్టి కళ్యాణములే నేటికిని వర్ధిల్లుచున్నవి. ఈ కాలపు సాంబారు, తిరుచ్చాళ్లు గుంటూరుజిల్లా భోజన తృప్తికి సరిరావని నా అభిప్రాయము.

ముత్తైదువలు వరసలయిన వారి తలలపయిన పుల్లాకుల టోపీలుపెట్టుట, మేక పెంటికల రుద్రాక్షమాలలు, పప్పులతో చందనపూతలు, అప్పటి వసంతములు, వరసలు మొదలగునవన్నియు మీశుభలేఖ నాకు పలుమారు జ్ఞాపకమునకు తెచ్చినవి.

పంచాగ్నులవారు నాకు బంధువులు. మీరు నాకు పరమ ఆప్తులు. శాస్త్ర విద్యాకోవిదులు, పండితులను ఆహ్వానించి గౌరవించు యీ శుభకల్యాణ సమయమున రాజాలకపోయినందులకు మనసా ఆలోచించుచున్నాను.

మీ వియ్యంకులకు నా నమస్కారములని చెప్పవలయును.

నా ఆరోగ్యాభివృద్ధి విషయములు యింకా 10 రోజులుచూచిగాని దృఢముగ వ్రాయజాలను.

కేసరికుటీరం
తిరుచూరు
20.4.51

ఇట్లు
కే. యస్. కేసరి.

సోమనాథుని పునః ప్రతిష్ఠ

శ్రీ సి. సి. పున్నయ్య

పునర్నిర్మితమయిన సోమనాథదేవాలయములో మేనెల 11వ తేదిన వేదాధ్యయన సంపన్నలయిన పురోహితుల మంత్రములతో దిక్కులు ప్రతిధ్వనించుచుండ, జ్యోతిర్లింగ ప్రతిష్ఠాపన రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ చే మహావైభవముగ జరిగెను. వివిధ ప్రాంత్యములనుండి వేలాదిప్రజలు అమితోత్సాహముతో వచ్చి మహోత్సవాన్ని దర్శించి తన్మయులైరి. ఆ శుభసమయమున నూటఒక్కసార్లు ఫిరంగి పేల్చబడెను.

సోమనాథదేవాలయము హిందూపుణ్యక్షేత్రమేకాక చారిత్రాత్మికంగాకూడ చాల ప్రసిద్ధమయినది. ఈ ఆలయము భారతదేశపు పశ్చిమతీరాన సౌరాష్ట్రద్వీపకల్పముయొక్క నైఋతి కొననున్న ప్రభాసపట్టణములో నున్నది. దీనినే దేవపట్టణం, సోమనాథపురమను పేర్లతోకూడ పిలుచుచుందురు. సోమనాథపురము సరస్వతీనది ముఖద్వారమున నున్నది. ఆనగరమునకు తూర్పుగా రెండుమైళ్లదూరమున హిరణ్య, కపిలనదులు ఎదురుదిశలలో వచ్చి సరస్వతీనదితో కలియుచున్నవి. దానికి షుమారు ఒక మైలుదూరమున వాయవ్యదిశగా కృష్ణ నిర్యాణస్థానముగా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రము కలదు. ముఖ్యముగా విష్ణుభక్తులకిది సంసేవ్యమైనది.

చరిత్రాధారములను బట్టి 1వ శతాబ్దమున సోమనాథపురము గొప్ప వాణిజ్యకేంద్రముగా నున్నట్లు తెలియుచున్నది. అప్పటికే ఆనగరంలో సోమనాథుని మొదటి ఆలయము నిర్మించబడియున్నది. నాలుగున్నర శతాబ్దముల అనంతరము మొదటి ఆలయము జీర్ణావస్థలో నుండగా రెండవదానిని స్థానికహిందూరాజులు నిర్మించిరి. అయిదు శతాబ్దముల అనంతరము ప్రథమ ఆలయపు శిథిలములమీద ప్రజలు మూడవ ఆలయమును నిర్మించిరి. ఆ కాలములో సోమనాథపురము అష్టఐశ్వర్యములతో తులతూగుచుండెను. సోమనాథుని ఆలయమునందలి ధనరాసులు ప్రపంచాన్ని ఆకర్షించినవి. వానికొరకే గజనీమహమ్మదు మనదేశముమీదికి దండెత్తి అనేకహిందూ దేవాలయములతోబాటు సోమనాథ దేవాలయమునుకూడ కొల్లగొట్టెను. సోమనాథుని విగ్రహమును పగులగొట్టి ఆలయమునందలి ఐశ్వర్యమును దోచుకొని పోయినప్పటినుండి భారతదేశపు స్వాతంత్ర్యము అస్థిరముగానే యుండెను.

గజనీమహమ్మదు తిరిగిపోయినంతనే మాల్వాధీశ్వరుడు భోజుడు, గుజరాత్ ప్రభువులగు భీమ్, కుమారపాలుడు నాల్గవఆలయపు శిధిలములమీద అయిదవదానిని నిర్మించిరి. కుమారపాలుని తర్వాత అనేక దాడులు జరిగినవికాని ఆదేవాలయము చెక్కుచెదరలేదు. ఢిల్లీసులాను సేనానాయకుడు చేసిన దాడివలన మాత్రం ఆలయపు కొంతభాగము శిథిలమైపోయెను. దానిని మహీపాలదేవుడు పునర్నిర్మించెను. దానిని మరల నాశనముచేయుటకని మూడుసార్లు ప్రయత్నించిరి. ఔరంగజేబు చక్రవర్తి 1706 సంవత్సరములో బ్రహ్మాండమైన దాడిచేసి ఆలయమును మహమ్మదీయ ప్రార్థనా మందిరముగా మార్చవలెనని ప్రయత్నించెను. కాని హిందూరాజులు దానిని ప్రతిఘటించి చివరకు దానిని రక్షించుకొనగలిగిరి. అనంతరమది జునాగడ్ సంస్థానములో నొకభాగముగా ఏర్పడినది. ఆనాటినుండి భారతదేశ స్వాతంత్ర్యసిద్ధివరకు ప్రజలకు శ్రద్ధతక్కువగా నుండుటచేత శిథిలావస్థలోనే యుండెను. సర్దారుపటేలుగారు

స్వాతంత్ర్యసిద్ధితో బాటు జ్ఞాపకచిహ్నముగా సోమనాథదేవాలయపు పునరుద్ధరణకు కంకణము కట్టుకొనిరి. ఆ కార్యక్రమనిర్వహణకుగాను కతియవార్ రాజప్రముఖుని అధ్యక్షతన ధర్మకర్తల సంఘము స్థాపించి 25 లక్షల రూపాయలను సేకరించిరి. ఒక కోటి రూపాయలను వసూలు చేయవలెనని వారి ఉద్దేశముకాని వారి యకాలమరణమువలన ఆ యవకాశము లేకపోయినది. అయినను పటేలుగారు తలపెట్టిన కార్యక్రమమును ఆసంఘమువారు నిర్విఘ్నముగా కొనసాగించి శిథిలావస్థలోనున్న ఆలయమును త్రవ్వి బయటికి తీయించి, పూర్వస్థానముననే ప్రస్తుతపు ఆలయమును నిర్మించిరి. సమర్థులగు శిల్పులచేత శాస్త్రోక్తముగా శివలింగమును చేయించి ప్రతిష్ఠకమర్చిరి. వెంటనే మండప గోపురముల నిర్మాణము ప్రారంభమైనది.

ఇచ్చట శాశ్వతమైన ఆకర్షణకై నొక అఖిల భారత సంస్కృత విశ్వవిద్యాలయ నిర్మాణము నకుగల అవకాశములను చర్చించుటకు సంస్కృత భాషావేత్తల పరిషత్తునుకూడ ప్రతిష్ఠాసమయమున నే సమావేశపర్చిరి. బాబూ పురుషోత్తమదాస్ టాండన్ గారు సమావేశమునకు ప్రారంభోత్సవము చేసిరి. తిరువాన్కూరు కొచ్చిన్ రాజప్రముఖ్ పరిషత్సమావేశమునకు అధ్యక్షత వహించిరి.


అదేసమయమున శ్రీకృష్ణుడు నిర్యాణముచెందిన పుణ్యస్థలములో నిర్మింపబడనున్న కృష్ణాలయమునకు శ్రీకృష్ణునివంశానికి చెందినవారని ప్రసిద్ధిగాంచిన సౌరాష్ట్ర రాజప్రముఖు శ్రీ జామ్సాహెబ్ గారు శంకుస్థాపనచేసిరి. ఈనిర్మాణం యింతకుముందు ఏనాడో జరగవలసినది. కాని జునాగడ్ నవాబుగారు అనుమతించకపోవుటచే ఆగియుండినది.

సోమనాథుని పునఃప్రతిష్ఠ, ఆలయ పునర్నిర్మాణము, శ్రీకృష్ణ నిర్యాణస్థానమున ఆలయనిర్మాణము ప్రతిహిందువునకు సంతోషకరమైనవి. వానితోబాటు సంస్కృత విశ్వవిద్యాలయ నిర్మాణముకూడ ప్రతి భారతీయుడు ఎదురుచూడవలసియున్నది. సంస్కృతభాషా వ్యాప్తిమీదనే దేశీయ వాఙ్మయాభివృద్ధి ఆధారపడియున్నది.

సోమనాథపురపు పూర్వవైభవమును, ఔన్నత్యమును తెలియజేయు యీ మధ్య త్రవ్వితీసిన వస్తుసామగ్రిని నిలవయుంచుటకు వస్తుప్రదర్శనశాల నిర్మాణముకూడ నుద్దేశింపబడినది.

విశ్వవిద్యాలయము, వస్తుప్రదర్శనశాలల నిర్మాణము విరివిగా ధనము వసూలయిననే కాని జరుగదు. కాబట్టి సంపన్నులు ఔదార్యముతో వాని నిర్మాణమునకు సహాకరించుట అవసరము.

——(:o:)——



ప్రియాన్వేషణ

శ్రీమతి చుండూరి రమాదేవి గారు

ఎంతటి మాయలాడి చెలి, యీగతి నన్ గికురించిపోయె నీ
పొంతకురాదుగా సుదతి, పున్నగరాజమ సుంత తెల్పవే
కంతుని జారి త్రోసి నను, కాంత యొకింత పరాఙ్ముఖంబుతో
చెంతను బాసిపోయె సుమి, చెప్పుము తప్పని కానుపించినన్.

ప్రణయ కలహాన నాపైన వంతగించి, మదనుబారికి నన్ విడచి మగువ చనియె
అతివ రూపంబు చెప్పెద నాలకించి దయను, చెలిజాడ తెలుపు కదంబతరువ.

బిందుచందురు హసియించు నెమ్మొగంబు, తళుకు వెన్నెల మరపించు ములకనవ్వు
సొరిది కలువల నేలెడు సొగసు కనులు, మెరపు తీవను బోలెడు మెలత మేను.

బిసరుకాడలబోలెడు పసనుగలిగి, కరములను చూడముచ్చట కలిగి తీరు
కరగిబోసిన బంగారు కణికలట్లు, వసుపు నిగ్గుల తేలును పదతి వ్రేళ్లు.

మగువ నెన్నంగ పొగడిక మాటలగును సుదతి, సర్వాంగశోభిత సుందరాంగి
ప్రణయ, కోపవర్వృత ప్రజ్వలాంగివచ్చి, యున్నదె యీ వైపు, వకుళభూజ.

అద్దము ముందునిల్చి దరహాసమంచిత చంద్రబింబమౌ
ముద్దులుగుల్కు మోమువయి, ముద్దియ తిల్కము దిద్దుచుండ నే
నొద్దికమీర చేరజని, యప్పని యాడితి నంతెగాని యిం
కెద్దియు నేరమే నెరుగ, యింతటికె పొలయల్క చెల్లునే !

నేరమె సుమ్ము కాదనను, నీరజపత్రవిశాలనేత్ర తా
వైరముపూని నాయెడల, వంతలపాలొనరించి యేగుటన్
నేరము కాదొ నీమదికి, నేర్పున యింతిని బుజ్జగించియున్
కూరిమిమీర నాదరికి, కోమలి నంపు రసాలవృక్షమా.

నాతి పెడమోము పెట్టిన నాటినుండి, కంటినిండుగ నిద్దుర గాంచలేదు
శూన్యదృష్టుల నల్దెసల చూచిచూచి, జీవముల బాయు దుస్థితికి చేరినాడ.

——(౦)——

స్వరార్ణవము

(ముత్యాల సరులు)



పూలహారము కంఠమందున
వ్రేలలాడెడు జటలు శిరమున
మేలికృష్ణాంజినము మూపున
మించు వల్కలము.

నుదుట నామము చేతదండము
కదురగా సన్యాసి యొక్కం
డుదయమున నాతురత నిలబడె
నొక్క వాకిటను.

"ఏరయా శ్రీత్యాగరాజులు
వారిగేహము నెఱుగ దెలుపుడు
కోరుదున్ తద్దర్శనంబును
కూర్మి దెల్పుడయా?

దూరదేశమునుండి వచ్చితి
వారికీర్తి విశిష్టగానము
తీరువినకుతుకంబు గల్గెను
దెల్పుడీ దయతో"

"నేను యాదును త్యాగరాజును
స్నానమాడగ బోవుచుంటిని
ఐనలోనికిఁ గృపనురండి ఇవె
అర్ఘ్యపాద్యంబుల్"

అనుచు నాసన్యాసి నెంతయు
వినతి సంతత పరచి యప్పుడు
మనమునన్ శ్రీరామచంద్రుని
స్మరణ మొనరించి

చేతతంబుర తంత్రి మీటుచు
శ్రోతలకు మది హాయిగొలుపగ
ప్రీతిగా గంధర్వగానము
వినిచె నాతడపుడ్.

"సంతసించితి నీదుప్రజ్ఞకు
నింతవరకును గానమీభువి
నంతుదెలసిన జ్ఞానమూర్తులు
అరసి తంతయున్.

ఇది మహోన్నత గ్రంథరాజము
పదిలమానటులుంచు మొక్కెడ
నదికినేనిటె బోయివచ్చెద
స్నానసంధ్యలకై."

రామజపమును పూజముగిసెను
స్వామి యింతకు రాక యుంటకు
నేమి కారణమేమి మసలెనో
ఏమి చేతునహో!

రెండుజాముల ప్రొద్దుపోయెను
వండియుంచిన వన్నియారెను
పండితోత్తముడేల రాడో!
వత్తునని పోయెన్.

త్రోవతప్పెనో! లేక మరచెనో!
ఈవసతి గుర్తింప డాయెనో!
పోవుదున్నె నార్యు కన్గొన
పురము వీధులకున్.

చనియు చనియును విసిగి కడకును
కనగ నాసరవంతి దోచక
తనగృహంబున కేగుదెంచెను
దారులంగనుచు.

మంచి తీర్థమునైన త్రాగక
కాంచనైతిని యోగివరునని
చంచలుండై దుఃఖహతిచే
చాగిలంబడియె.

ఇంతలోనను రాత్రియగుటను
కొంతవడి నిద్రించి తానటు
వింతగా కనుమూయు నంతనె
వెలుగు కన్పించె.

పగలు గన్పడినట్టి, పురుషుం
డగుపడియె స్వప్నంబునందున
వగపుడక్కుమటంచు బల్కెను
వత్సలత్వమునన్.

అయ్యొ నేనే నారదుండను
తియ్యనగు నీ గాన సుధకును
నెయ్యమున నేగట్టువడితిని
నిన్నుగనుగొంటిన్.

కౌతుకము మది పట్టజాలక
లాతిపుణ్యులు గాన జాలని
రీతి యతివేషమును నేడు
ప్రీతిజేకొంటిన్.

దాచ నిచ్చితి నీకు విడగా
దోచియే యాగ్రంథరాజము
నోచనది యీ భువికి డిగియెడు
నోము విభవముగా.

ఎఱుగు మది స్వరార్ణవంబని
పరగు నొక సంగీత గ్రంథము
ధరణిలోనను నూతనంబిది
దక్కెనో నీకె.

నీవలన సంగీత మీభువి
జీవముంగని వృద్ధినొందును
కావుననె శ్రీరామ భక్తా
గ్రంథమున్ గొనుమా.

గానమునకౌ విషయ మంతయు
కానగల వీగ్రంథమందున
దీని వెల్లడిజేయు మీభువి
స్థిరముగా నుండ.

అనుచు గనుచుండగనె నారద
మునియు నంతర్ధానమయ్యెను
మనసులోనిడె ధన్యవాదముల్
మానికా త్యాగయ.

"వేణి"



ప్రసిద్ధ ప్రేమగాథలు

షాజహాన్ - ముంతాజ్ మహల్

ప్రేమగాథలనగానే, బుద్ధకంఠమయే రెండేఉజ్వల ప్రేమగాథలు తలపుకువస్తాయి. లైలా మజునూ, ముంతాజ్ మహల్ - షాజహాన్. ముంతాజ్ మహల్ - షాజహాన్ ప్రేమగాథ, తాజమహాల్ కట్టు కథన్న మాట.

ముంతాజ్ మహల్ ప్రేమగాథ, ఆధ్యాత్మికంగా, సారస్వతంగా, ఊహాగానంగా, గుబాళించక, ఒకచిహ్నాన్నికూడా - తాజమహాల్ రూపంలో నిర్మించుకుంది. నిజానికి ప్రేమ కర్థమడుగుతే, చిరస్థాయి తాజమహాల్.

భారతదేశచరిత్రలో హిందూయుగం తర్వాత, మొగలాయిల చరిత్ర అన్నివిధాల వుజ్వలమైనది. ఎందుకంటే ప్రాచ్యనాగరికత లలితకళలు - సమస్తం ఒకశ్రుతిలో మేళవించి, మనజాతికి, శిల్పానికి, ఔత్సుక్యానికి, మెరుపులు దిద్దాయి. ఆమొగలాయీల చక్రవర్తుల యుగమే, ప్రేమికులకు ఆదర్శప్రాయమైన ఒకగాథా యుగమైందని చెప్పవచ్చు. అనార్కలి, రోషనార, జబున్నీసా, ప్రేమగాథలు ఎంత అద్భుతమైనవి! సత్యాత్మికప్రేమకై వారి ఆత్మలెంత పరితపించి, వికసించి, వాసనలేని చక్రవర్తుల మాధ్యానికి పసివాడిపోయి, నశించి పోయాయొకదా! బహుశా వారి వారి ఈప్సితార్థం, ముంతాజ్ మహల్ - జీవితంద్వారా మూర్తీభవించిందేమో.

షాజహాన్ చక్రవర్తి, ఆర్ద్రహృదయంగల చక్రవర్తి. రసపిపాసి. కళోపాసకుడు. ప్రేమఅంటే అర్థంతెలిసిన చక్రవర్తి. అందుకే ముంతాజ్ మహల్, కరగ్రహణం చేయడానికి అవకాశం కలిగింది.

సార్వభౌముడైన చక్రవర్తి షాజహాన్, ముంతాజ్ మహల్ ప్రేమ సామ్రాజ్యంలో సామంతుడే! ముంతాజ్ మహల్ మంజుభాషిణి! విద్యావతి! అందుకే, వారి హృదయాలు ఒకే ఆనందరాగాన్ని ఆలపిస్తూండేవి! "నీవు నేను కలసిన చోటనే స్వర్గముప్రియా," అని తన జీవితాన్ని అమృతమయం చేసుకొనేది, ముంతాజ్.

వారి ప్రేమ ఫలితంగా నలుగురు కొడుకులు, ఒకకుమార్తె కలిగారు. కొడుకులు దారా, షూజా, ఔరంగజీబు, మురాదులు - కూతురు జహానారా.

ఆ కాలపు రాజనీతి ఈ ప్రేమగాథకి చెప్పుకోవలసివుంది. ఎందుకంటె ఆ కాలపు రాజనీతి ముంతాజ్ - షాజహానుల ప్రేమ జీవితానికి కొంత, అశాంతి కల్గించింది. కారణం, అప్పటి రాజనీతి ఏమంటే - శక్తిమంతునిదే సార్వభౌమత్వము. దారా, షూజా, ఔరంగజేబు, మురాదులు, తండ్రి బ్రతికియుండగానే సింహాసనంకోసం భ్రాతృవైరం పెంచుకొని, తల్లిదండ్రుల జీవితాలను అశాంతి యుతం చేశారు.

ఆరోజులలోనే ముంతాజ్ గర్భవతయింది. బిడ్డల తిరుగుబాటు వైనాలు ఆమె మనస్సును మరింత కలవరపరిచాయి. ముంతాజ్ జీవితంపైనే, తనసర్వస్వం నిక్షిప్తంచేసుకొన్న చక్రవర్తి, ముంతాజ్ సుఖ సౌఖ్యాలకోసం సర్వవిధాల తాపత్రయ పడ్డాడు.

కడుపులోనిబిడ్డ కడుపులోవుండి రోదనం చేయకూడదు. ఆ సూచన మాతకు, మృతి ఆసన్నమయే సూచన. ముంతాజ్ గర్భంలోని శిశువు రోదించింది. ముంతాజ్ విన్నది. తానింక బ్రతకనని నిశ్చయించుకుంది. షాజహాన్ చక్రవర్తికి ఆసంగతి తెలిసింది. ఎంతమంది వైద్యులనో రప్పించి వైద్యసహాయం ఏర్పరచాడు. ముంతాజ్ "నాథా! మీ పిచ్చికాని, నన్నెవ్వరూ బ్రతికించలేరు. నాకు మరణమంటే భయములేదు, కాని, మీనుండికల్గే ఎడబాటు తల్చుకుంటే భయముగానున్నది, నాథా!" అన్నది.

అహో రాత్రులు షాజహాన్ ఏకదీక్షతో నిద్రాహారాలుమాని, అల్లాను ప్రార్థించాడు, తనప్రాణ ధనమును - తనహృదయేశ్వరిని కాపాడమని. కాని, షాజహాన్ చక్రవర్తి గొప్పప్రేమికుడే, అయినా,. మానవమాత్రుడు! పరమేశ్వరుడు చక్రవర్తి ప్రార్థనలు వినలేదు.

ముంతాజ్ మరణశయ్యమీద ఉంది. పక్కన కూతురు జహానారా సకలోపచారాలు చేస్తూ, కంటికి రెప్పలా తల్లిని కనిపెట్టుకుంది. "అమ్మా! జహానారా! నాయన్ని, ఓమాటు పిలువమ్మా!" అంది ముంతాజ్. షాజహాన్ రాగానే తెచ్చుకున్న బలంతో ఆప్యాయంగా, కడసారిగా, పతిని చూచుకొని కనులపండువు చేసుకుంది. "నాథా! నా అంతిమ కోర్కెలను తీర్చరూ!" అని అడిగింది. "అంతకన్నా మహాద్భాగ్యమేముంది ముంతాజ్! చెప్పు! నీకోర్కెలేమిటో చెప్పు!" అని చక్రవర్తి అశ్రుతప్తలోచనాలతో గాద్గదికంగా అడిగాడు.

"నాథా! నాగృహిణీత్వాన్నీ, నన్ను పోగొట్టుకొన్నదుఃఖాన్ని, నూత్నవధువుతో మర్చిపోవద్దని నాకోర్కె............తర్వాత నాకలలకి రూపందిద్దరూ! నా సమాధిపై ప్రపంచాన్ని విస్తుపరచే ఒక మహల్!" అంతే! ముంతాజ్ కడసారిగా ఒక్కసారి షాజహాన్ని, అక్కున జేర్చుకొని ప్రాణాలు విడిచింది.

సార్వభౌమునికి ప్రియావియోగం దుర్భరమైపోయింది. తనధీశక్తినీ, అర్థశక్తినీ ధారపోసి, షాజహాన్ ముంతాజ్ని, తాజమహల్ లో ప్రతిబింబితం చేసుకున్నాడు. మానవుని మేధస్సుకి మెరుగులు దిద్దింది తాజమహల్. ప్రేమికులకు పవిత్రమైంది తాజమహల్.

(ఆలిండియా రేడియోవారి సౌజన్యముతో.)

యం. సుశీల.


లక్నో ఇమాంబారాలు

ఏడుగురు నవాబులు

శ్రీమతి [illegible]

లక్నోను చూడదలచినవాళ్లు లక్నోలోనున్న పెద్దపెద్ద "ఇమాంబారాలు" చూడకుండా వెళ్లిన వారుండరు. నేను [illegible] చెందిన [illegible] శ్రీ లక్ష్మణస్వామిని గురించి తెల్సుకోవాలని [illegible] ఈ "ఇమాంబారాలు" చూడటానికే ఇది [illegible].


లక్నోలో ఏర్పాటైన పెద్దకట్టడాన్ని చూచినా, కొంచెం శిల్పాల నుంచి [illegible] తెలుసుకొనేటందువల్ల ఈ పట్టణము [illegible] నవాబులకు చెందినదేనని [illegible] ఉన్నది. ఈ పెద్దకట్టడములు పూర్వపు ఏడుగురు [illegible] (అవధ్) నవాబుల [illegible].



బడా ఇమాంబారా

అన్నిటిలోకీ ముఖ్యమైనది "బడాఇమాంబారా". దీనిని మనము దేశచరిత్రలో చదివితే అసఫుద్దౌలా అనేనవాబు [illegible] తనకు తానే కట్టించుకొన్నాడని [illegible]. ఈ అసఫుద్దౌలాయే [illegible] ఫైజాబాదునుంచి, లక్నోకి మార్చాడుట. 1784వ సంవత్సరంలో లక్నో పట్టణంలో చాలా విపరీతమైన గొప్ప కరవు వచ్చినప్పుడు, ప్రతివానికీ పని [illegible] ఈ పెద్దకట్టడాన్ని

ప్రారంభించాడంటారు. [illegible] ప్రఖ్యాతి కాంచిన ఒక (Architect) నిర్మాణశిల్పి, [illegible] అనేకులు ఈ 'బ్రహ్మాండమైన' ప్లాను, డిజైన్, (Design) చేశాడట. ఈ కట్టడములోని మసీదులు 186 అడుగుల పొడవు, [illegible] అడుగుల వెడల్పు, [illegible] అడుగుల ఎత్తు ఉన్నది. ఇంత పొడవు వెడల్పు, ఎత్తుగల ఈ కట్టడము [illegible] ఆధారపడియున్నదిగాని, ఒక్క స్తంభముకాని కనపడదు. స్తంభములులేని ఈ కట్టడాలు ప్రపంచ మంతటిలోనే [illegible]. [illegible] వున్నవి [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] "[illegible]" అంటారు. [illegible] [illegible] [illegible] ఉన్నవి. [illegible] [illegible] '[illegible]', "[illegible]" [illegible]. [illegible] "[illegible]" [illegible] [illegible] [illegible] కనబడదు.




తాజ్‌మహల్

అక్బరుగారి తరువాత [illegible] [illegible] [illegible] [illegible] [illegible], ఇంకా అనేక కట్టడాలు కట్టించాడట. ఈన [illegible] [illegible] [illegible] ఒక చిన్న [illegible] కట్టించుకోవాలని [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] కట్టించుకోలేకపోయాడు.

ఇంతలోనే బ్రిటిష్‌వాళ్లు వచ్చినప్పుడు, సాదత్ అలీ కొడుకు ఘాజీఉద్దీన్ హైదర్ అనేవాడు, బ్రిటిష్ వాళ్ళకు నేపాల్‌మీదను దాడిచేసినప్పుడు చాలా సహాయము చేయుటవల్ల - బ్రిటిష్‌వాళ్లు ఘాజీఉద్దీన్ హైదర్‌ని రాజుగానే ఉంచుటకు అంగీకరించారు. అప్పుడు ఘాజీఉద్దీన్ గొప్ప ఆనందముతో లక్నోలోనే, తనకొరకు ఒక పెద్ద గోరీని కట్టించుకొన్నాడు. (కాని చనిపోయిన పిమ్మట తనను అక్కడనే పాతిపెట్టినట్లు) అరేబియాలో, హజరత్ అలీనాజఫ్ అనేవాడి గోరీమాదిరి "ప్లాను"తో కట్టించుకొన్నాడు. దీనినే 'షానాజఫ్' అంటారు. ఇక్కడనే మధ్య పెద్దహాలులో ఘాజీఉద్దీన్ హైదర్ యొక్కయు, అతని ఇంగ్లీషు భార్య అయిన "ట్లై" అనే ఆమె యొక్కయూ గోరీలు గలవు. ఈ పెద్దహాలు తలుపులు బర్మాలో, బర్మాటేకుతోనే చేయబడి తెప్పించబడినవట.

ఘాజీఉద్దీన్ కొడుకు నాసిర్ ఉద్దీన్ కూడా చాలా కట్టడాలు కట్టించాడుగాని ఎక్కువ ప్రశంసనీయమైనవి కావు. కాని అతని కుమారుడు మహమ్మద్ అలీషా, అనే వాడు లక్నోలోగల తన పూర్వీకుల కట్టడాలను అన్నింటిని మించిన చాలా చక్కని భవనము కట్టనిశ్చయించినాడు. ఎక్కువ పెద్దది కాకపోయినా చక్కని పనుల తో symmetrical గానూ కమనీయము గానూ ఉండునట్లు తన కొరకు గోరీగా ఒక భవనం నిర్మించాడు. దానినే "ఛోటా ఇమాంబారా" అంటారు. దీనికి ముందు వైపు ఒక కొలను (Rectangular shape) గలదు. ఆ కొలను మధ్య మధ్య చక్కని ఫౌంటెన్లుకూడా ఉన్నాయి. చూచుటకెంతో ఆనందాన్ని కలుగజేస్తూఉండే ఈ చిన్న 'ఇమాంబారా' ఆగ్రాలోని 'తాజ్‌మహల్' ని జ్ఞాపకానికి తెస్తూ ఉంటుంది.



ఛోటా ఇమాంబారా

ఈపురాతనకట్టడా లన్నిటిలోనూ మొహరం పండుగకు చాలా దీపాలు పెట్టి ఉంచుతారు. ఈ దీపాలు (illuminations) చూచుటకు అనేకులు వెళ్తార్లు. తర్వాత నవాబులలో ఆఖరువాడైన ఆజమద్ఆలీషా అనేవాడు లక్నోపట్టణ మంతా ప్లాను వేసి, "హజరత్ గంజి" వీధి, అమీనాబాద్, చౌక్, మొదలైనవన్నీ కట్టించాడట. ఆఖరు నవాబైన అజమద్ఆలీషా 1837 సం॥ మొదలు, 1842 సం॥ వరకు రాజ్యమేలినాడట. అతనికొడుకైన వాజిద్ఆలీషాను తరిమివేసి బ్రిటీష్, మళ్ళీ లాక్కున్నారని చెప్తారు. వాజీద్ఆలీషా కలకత్తాకుపారిపోయి అక్కడనే ప్రాణములు విడిచినాడట.

అంతటితో లక్నోలోని ఏడుగురు నవాబుల సమాచారం సమాప్తి.

సోవియట్ రష్యాలో పిల్లల థియేటర్లు:

వాటికై నాటక సంచయం



సోవియట్ రష్యాలో ప్రభుత్వమూ, సమాజమూ కూడ పిల్లల ఎడల బహుశ్రద్ధ కనపరస్తున్నాయి. పిల్లల విద్యాభ్యాసము బడులలో మాత్రమే పూర్తి కాదు. స్కూలుబయట వారి జీవితంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోబడుతూంది.

సోవియట్ రష్యాలో పిల్లలు, తమ చిన్ననాటినుండి కూడా, కళలయందు ఆసక్తి, గౌరవము కలిగియుండేలా తర్ఫీదు పొందుతున్నారు. చిత్రకళ, గానము, సంగీతము, నాట్యము, నటన, మొదలైన వాటిలో నేర్పు వున్నవారికి, కళాసదనాలలో ప్రత్యేక శిక్షణ లభిస్తుంది.

ఇటువంటి కళాభ్యాసానికి పిల్లల థియేటర్లుకూడా వుపయోగింపబడుతున్నాయి. ఏడు, పదిహేడు సంవత్సరాల మధ్య పిల్లలకు, యిట్టి థియేటర్లు చాలావున్నాయి రష్యాలో. వారి వారి వయస్సును బట్టి, వారి అభిరుచులూ, అవసరాలూ మారుతుంటాయి కనుక (మరీ చిన్న పిల్లలకు సంతోషం, విజ్ఞానం కలిగించేవి, యవ్వనంలో అడుగుపెడుతున్నవారికి రుచించవు.) యీథియేటర్లు రక రకాల నాటకాలు ఆడుతాయి. నాటకాలన్నీ మూడు తెగలుగా విభజిస్తారు: బాగా చిన్నపిల్లలకోసం, మధ్యవయస్సు పిల్లలకోసం; సీనియరు స్కూలు వయస్సు పిల్లలకోసం. ఈ విధంగా అందరికీ పూర్తి వుత్సాహాన్నీ, విజ్ఞానాన్నీ కలిగించేందుకు ఆవకాశంవుంది.

తమ నాటక ప్రదర్శన కాలలంటే పిల్లలు అమితోత్సాహాన్ని ప్రదర్శిస్తారు. ఆనాటకాలలో వారికి అతిముఖ్యమైన సమస్యలకూ, సందేహాలకూ, జవాబులు లభిస్తాయి. థియేటర్లు పిల్లల విజ్ఞాన దృక్పథాన్ని విశాలం చేస్తున్నాయి. వారికీ కమ్యూనిష్టు సమాజస్థాపనలో ఎట్లాతోడ్పడి తమ జీవితాలు అర్థపూరితం చేసుకోవాలో నేర్పుతున్నాయి.

పిల్లల థియేటర్లలో ప్రదర్శింపబడే నాటకాలలో, కట్టుకథలు, యితిహాసాలూ, సాహసకృత్యాలూ, మొదలైనవాటిమీద ఆధారపడిన నాటకాలూ, రష్యన్, యితర ప్రపంచంలోని పిల్లల సాహిత్యంలోని కథలను, ప్రఖ్యాత నాటకాలూ వుంటాయి. వాటన్నిటిలోనూ, మానవత్వంలోని మహోద్దేశాలూ, దేశాల మధ్య స్నేహసంబంధాలూ, మొదలగు వున్నతాభిప్రాయాలు యిమిడి వుంటాయి.

స్కూలుజీవితం, స్కూలుపిల్లల సమస్యలు, ఇతర పిల్లలయెడల, ఉపాధ్యాయుల ఎడల, పెద్దల ఎడల, పిల్లలు చూపెట్టవలసిన నడత, మొదలగు విషయాలమీద రచింపబడిన నూతన సోవియట్ నాటకాలకు, యీ థియేటర్లలో ప్రముఖస్థానంవుంది. ఆ తెగలోకి, విలుదిమోవా వ్రాసిన "నిజమైన స్నేహితుడు" మిఖాల్కోవ్ వ్రాసిన "ఎర్రటై" అనే నాటకాలు, వొస్తాయి.

తరుచుగా యువకార్మిక కర్షకులు, వారి విజయాలూ, కథావస్తువుగా రచింపబడిన నాటకాలు కూడా ప్రదర్శితమౌతూంటాయి. అటువంటి వాటిలో పేర్కొనతగినవి, కాసిల్ రచించిన "నాప్రియమైన పిల్లలూ!" ఇరోష్నికోవా రచించిన "సైబీరియాలో ఒకచోట" సురుపీ రచించిన "రొమాన్సర్స్,"

అన్నిరకాలైన జాతి, రంగు విద్వేషాలనూ, అసమానత్వాన్నీ పిల్లలందరూ అసహ్యించుకునేలా చెయ్యటం ఒకముఖ్యవిధిగా భావిస్తాయి సోవియట్ నాటకాలు. ఇందుకోరకు పెట్టుబడిదారీ, వలస దేశాలలో జరుగుతూన్న అన్యాయాలను బయల్పరచే నాటకాలు ప్రదర్శితమవుతున్నాయి. అట్టివాటిలో లుబిమోవా రచించిన "మంచుబంతి" "వీరులారా! ముందుకు" అన్న నాటకం, పేర్కొనతగినవి.

నాటకాలు పిల్లల మనస్సులమీద చాలా ప్రాబల్యం పొందాయి. అందుచేత పిల్లల నాటకాలలో సూక్ష్మమైన సౌశీల్య ప్రదర్శనం చాలా అవసరం, ఆచిన్న ప్రేక్షకుడికి అనుకరించడానికి తగిన కథానాయకుడు మాత్రమే చూపబడాలి. నాటకం చూస్తున్నప్పుడు, యీచిన్నవయస్సు ప్రేక్షకుడు వ్యక్తంగాకాని, అవ్యక్తంగాకాని దానిలోని పాత్రలయొక్క కొన్ని చేష్టలను, నడతనూ, ధైర్యం, మంచితనం, న్యాయం, పరిశ్రమ, దయ, దేశభక్తి మొదలైన వున్నత భావాలనూ అనుకరించ ప్రయత్నిస్తాడు. నాటకంలో తనకునచ్చిన ఒకపాత్రను అనుకరించాలి అనేకోరిక, అతన్ని, తన బయట జీవితంలోకూడ మార్పులు తెచ్చుకొనేలా ప్రోద్బల పరుస్తుంది. తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు, పెద్దలు ఎడల తన నడత, సమాజ జీవితంలో తన పాత్ర, అతనికొక ప్రాముఖ్యతనిచ్చి, తన కథానాయకునిలా నడచుకొనేలా ప్రోత్సాహ పరుస్తుంది.

సోవియట్ థియేటర్లలో ప్రదర్శింపబడే ప్రతినాటకం, పిల్లలకు జ్ఞానబోధ కల్గించి, కమ్యూనిస్టు సమాజ నిర్మాణంలో అతడు తగిన పాత్రవహించేందుకు కావలసిన వ్యక్తిగత పరికరాలు, ఆశయాలూ, అతనికి సమకూర్చేందుకు ప్రయత్నిస్తుంది.

ఈవిషయంలో మాస్కోలోని పిల్లల థియేటర్లు చాలా కృషిసల్పింది. ఇది తన ముప్పది సంవత్సరాల జీవితంలో, ప్రఖ్యాత నాటక కర్తలచే రచియింపబడిన నాటకాలు, నూటికి పైగా ప్రదర్శించింది. ఈపిల్లలకేంద్ర థియేటరు ఇంకొక బాధ్యతకూడా నిర్వర్తిస్తూంది. దేశంలోని వివిధప్రాంతాలలోని పిల్లల నాటకాలను ప్రస్ఫుటితంచేసి, భావిసమాజ నిర్మాతల కనుగుణమైన నాటకాలు ఎన్నో ప్రదర్శిత మయ్యేలా చూస్తూంటుంది.

("టాస్" నుండి)

———(o)———

నవోఢ


కలికితనంపునిండు నవకమ్ము గుపించె, నొడల్ కడాని కాం
తుల దులతూఁగె, సొంపిలె కనుంగవ కప్పుకళాయిదొప్పు, బు
గ్గలు నునుపారె, మోవులు తొగర్చె, పిఱుందులు బూరటిల్లె ను
గ్మ వికుచయుగ్మకుట్మల వికస్వర యౌవన చైత్రవేళలన్.

తల్లిదండ్రుల్ దనపెండ్లిగూర్చి తలపోతల్ సేయువవ్వేళ బొ
మ్మలపెండ్లిండ్లను కట్టిబెట్టి నిజదాంపత్యార్థి భావాళికిన్
కలలేకాపురమై చెలంగ చెలులైనన్ విస్తువోజాలు సి
గ్గులమ్రుగ్గుల్ బచరించెజవ్వనపు నిగ్గుల్ నించు నున్బుగ్గలన్.

ఆ కల్యాణమనోజ్ఞ మంటపమునం దానించెనెమ్మోము డా
మోదాల్మిద, నిసర్గనిర్భర వయస్స్ఫూర్జద్వపుశ్శ్రీ శర
ద్రాకేందు ద్యుతిమున్నభోని భవనోఢాగాఢ వ్రీడాభరం
బేకాంతమ్మున కాంతుజేరు తరియం దేమాయె నమ్మాయికిన్ !

యస్. సి. జోగారావు.

—(o)—



తరుణీలలామల తలకట్టుల తీరులు

కె. సభా

రూపం ప్రకృతి ప్రసాదించిన వరమైతే అలంకారం మానవులు సృష్టించుకున్న సంపద. కనుకనే ఎంత అనాకార్లైనా ఎంతటి అందగాడైనా ఉదయంలేచిందే అద్దం ముందు నిల్చోడం తప్పనిసరైంది.

ఈ అలంకరించుకోవడంలో స్త్రీలకు పెట్టిందిపేరు. చీరకట్టు, జాకెట్టు మట్టు ఒక ఎత్తైతే తలకట్టు ఒక యెత్తు.

పురాతన కాలంలోనూ ఇప్పటికిగూడా తలకట్టు కొప్పులరూపంలో బహుముచ్చటగా కనబడుతుంది.

పురాణాల్లోనూ, ప్రబంధాల్లోనూ కొప్పులస్థానం తారాపథాన్ని అందుకున్నది. భారత శిల్పకళలో ప్రభవించిన స్త్రీమూర్తుల విగ్రహాలన్నిటికీ కొప్పులే గొప్పగా కనిపిస్తాయి. సరసానికి విరసానికి గూడా ఈ కొప్పులే ఉనికిపట్టు లయ్యాయి. అర్జునుడు ద్రుపదునిపట్టిని కొప్పు పట్టుకుని ముద్దిడుకుంటే దుశ్శాసనుడా పాంచాలి కొప్పు బట్టి రట్టుకీడ్చాడు.

సుభద్ర సోయగానికి, సత్యభామ సరసానికి, వరూధిని వయ్యారానికి, సీతమ్మ సౌందర్యానికి తదితర పౌరాణిక ప్రబంధ నాయికీ మణుల సింగారాలకు ఈజుట్టు తరులే అందానికి జీవం పోసే అలంకారాలు.

ఇప్పటికీ పల్లెల్లో చాలామంది కొప్పులే వేసుకుంటుంటారు. అందుకే..

“మొగిలిపూలు ముడుచుకొని పిల్ల
మొగునివెంట వెళ్ళేపిల్ల
నీకొప్పులోని జాలారులు పిల్ల
కోటి రూకల సొమ్మా పిల్ల..”

అంటూ పాడుతుంటారు పల్లెల్లో. ఒక్కొక్క చోట ఈ కొప్పుల చరిత్ర మహా రసవంతంగా కనబడుతుంది. ముసలమ్మలు చెప్పేకథల్లో ఒక చోట ముగ్గురు ఆడబడుచులు

సమూవేశ మయ్యారట. ఎవరి కొప్పు అందంగా వుందనే సమస్య వుత్పన్నమై చివరికి ముగ్గురూ కొప్పులువిప్పుకొని రచ్చకెక్కారట. కారణం తెలిశాక చుట్టుప్రక్కలవారు నివారిస్తే ఆగారట.

పురాణ ప్రబంధ సాహిత్యాల్లోకంటేకూడా పల్లెసాహిత్యంలోనే ఈకొప్పుల కోలాహలం ఎక్కువగా కనబడుతుంది. మాటల సందర్భాల్లో వారు దొర్లించే వర్ణనలు ఏకవి కలానికీ అందని కవితా ప్రసంతులు.

"మా బుల్లి సక్కదనం ఎంతని సెప్పను. ఆ కొండంత కొప్పు, ఓ.. తట్టెడు పూలు.. నడిసి పోతుంటే పచ్చని సెట్టు పరుగిడేలా వుండేది.." అంటూ....

"ఓ సెంప తాకితే వజకారేది, ఓసెంప తాకితే పాలు గారేద"ని వర్ణిస్తారు.

ఇహ ఆకొప్పుల్లో ముడుచుకొనే పూలను గురించి వాటిపరిమళ ప్రభావాల గురించి వివిధ ప్రాంతాల పల్లె సారస్వతం వివిధ రీతులగా వుంది:

"రావోయీ సినదాన
సెల్లూరి సెరజాణ
ఆపల్లె.. ఈ పల్లె..
అడవి.. గొల్లా పల్లె..
నీకొండంత కొప్పు పై
నిండా కొండామల్లె.."

మల్లెలంటే ప్రాణంలేచివచ్చే పడుచులు కొండంత కొప్పు పెట్టుకొని ఆ కొప్పు ఎత్తు పూలు పెట్టుకోవడం అలవాటని ఈ చిన్ని గేయం చెబుతుంది.

"కోలు కోలో సిన సీతి
కోలు కోలో పెద సీతి
నీకొప్పులో వాసనా
కోటి ఆమడ బార"

ఇదెక్కడి కవిత్వమోగాని ఆమె కొప్పులోని పూల పరిమళాలు కోటి ఆమడల దూరం చిమ్ముతాయని ప్రియుడో వాపోతున్నాడు.

నాగరికత ఎదిగే కొద్ది, ఫేషన్లు ముదిరే కొద్దీ కొప్పులనుండి తలకట్టు జడ కట్టుకు రూపొందినట్టు తెలుస్తున్నది. ఈజడలు మొదట ఆడ మగ భేదంలేక చిన్నతనంలో అందరూ వేసుకునేవారు. నాచిన్నతనంలో జడవేసుకుని పూలుపెట్టుకున్న రోజులు

యిప్పటికీ గమనమున్నాయి. ఇప్పుడిప్పుడూ ఆడపిల్లలకు గూడా క్రాపులుచేయడం అలవాటులోనికి వస్తున్నదిగానీ మునుపు పదేనేళ్లు నిండినా మగపిల్లలకు జడలువేయడం కద్దు.

పురాణ పురుషుల్లో శివుడు జడలు వేసుకున్నాడు కనుకనే అతని సౌందర్యం, నృత్య భంగిమ చూపరులకు మిరుమిట్లు గొల్పేదని మన సారస్వతంవల్లా తెలుసుకోవచ్చు.

ఈ జడలల్లడం ఒక ప్రత్యేకమైన కళగూడా. రాను రాను ఇందులో క్రొత్త క్రొత్త మార్పులు పరిశోధనలు గూడా పరోక్షంగా జరిగాయనడంలో అబ్బురంలేదు. వీటికి కావలసిన పిన్నులు తదితర అవసరసామగ్రి అంతా ఒకపరిశ్రమగా రూపొందడం జరిగింది.

తొలిరోజుల్లో జడచివరన కుచ్చులుంచుకొనేవారు. ఇప్పటికీ ఇది చాలా ప్రాంతాల్లో అలవాటులోవుంది. ఈ కుచ్చులను బంగారు కుప్పెలతో వెండి చిరుగిన్నెలతో బిగించేవారు. ఈజడకుచ్చులు ఎంతకాలమునుండీ అలవాటులో వుందో చెప్పలేము గానీ పల్లె సారస్వతంలో దీనికి గూడా స్థానమివ్వబడింది. ఒకయువకుడు కట్టుకున్న భార్యను ఒదిలెట్టి పరాయి కన్నెల్ని పల్కరిస్తున్నాడని, అదితగదని ప్రబోధించే ఒక పాటలో అతని భార్యను వర్ణిస్తూ

"రాగులే యిసరంగ
రాధూళి గప్పంగ
ఈపుసా యిన్నారు
కుచ్చులాడంగ"

అని చెప్పబడింది. పల్లెపడుచుల దినకృత్యాల్లో రాగులు విసరడం ఒక భాగం. ఆరాగులు విసరడంలో ఆమె బలాన్ని చెబుతూ ఆసమయంలో ఆమెజడకుచ్చులు ఎలాగా నాట్యం చేస్తాయో చెప్పబడింది. కదిలే జడకుచ్చుల్లో మెదిలే సౌందర్యం అలాగే వుంటుంది.

గంగిరెద్దుల దాసర్లలో గూడా ఈ జడకుచ్చుల ప్రభావం కనబడుతుంది. నోరూ వాయిలేని పశువులచేత సీతారాముల కల్యాణ ఘట్టాన్ని నాటకంగా ఆడిస్తారు. చివరన,

"సీతమ్మ జడకుచ్చులాడెనే జయ
రామన్న గిగికెట్లు మోగెనే జయ
ఆనంద మానంద మాయెనే"

అంటూ తన్మయత్వంతో మంగళగీతిని పాడుకొను.

జానపదుల్లో ప్రాముఖ్యం [illegible] చాల మట్టుకు తగ్గించనే చెప్పాలి. [illegible]

[illegible] తగ్గిపోయింది. [illegible] స్థానాన్ని

[illegible] ఆక్రమించాయి. [illegible] ప్రాముఖ్యం

మాత్రం [illegible]

[illegible]

[illegible] అంతరించింది.

ఆ నాటి [illegible] కాలంలో [illegible]

[illegible] ఆకర్షణం,

ఆ నాటి [illegible] మారింది.

—(०)—

([illegible])





[illegible]



భార్య అంటే?

శ్రీమతి పసుపులేటి శాంతకుమారి

భార్య అంటే బానిస కాదోయ్, భావి జీవిత భాగ్య సంపదల,
మాతృ దేశపు మహోదయమునకు, మార్గ మిడెడి మనుగడ ఓయ్.

సన్నటి వెలుగుతో, గలగల ధ్వనితో అంధకారంలో అజ్ఞానంలో మునిగిన ప్రపంచాన్ని మేలుకొలుపుతూ, ఆకాశాన్ని అలముకున్న కారు మబ్బులను చీల్చుకుంటూ సాగిపోతుంది మా బండి. తమ ముదము కోసం, ప్రపంచానికి ముప్పు తెస్తున్నామన్న సంగతి మరచి మేఘాలు ముద్దిడుకోవడంతోటి ఉరుములు ప్రారంభమయ్యాయి.

"స్త్రీ యన రక్తమాంసముల చక్కని గ్రథనము కాదు, స్వర్గము చవిచూపి, మోక్షమునకు ద్వారము గృహమున కధికారి" అన్న శారద ఉద్రేకపు వాక్యాలను స్మృతికి తెచ్చుకుంటూ ఇల్లు చేరాను. వెంకన్న గాడి గుడిసెలో గుసగుసలు ఆగిపోయి, చిన్నటి ఆ కిటికీగుండా పరికిస్తూ నిలబడ్డాను. అంధకారాన్ని ప్రాలద్రోలి, జ్ఞానోదయానికి మార్గం చూపుతున్నట్లు ఆ చిన్నటి దీపపు వెలుగు ఆ గృహాన్ని అలంకరించింది. మంచంమీద వెంకడు ఉద్రేకంతో కేకలు వేస్తున్నాడు. జిలుగు చీకటిలో వెంకి వణుకుతూ నిలబడింది.

"ఈ యారదాకా... ఏడబోయావు" "నంజా" చంపేత్తానంటూ పైకిలేచాడు. లచ్చి కదలలేక పోయింది.

'నీవు నా పెండ్లానివి... నేను .. నీకు ముడేసింది, నేను చెప్పినట్లు నీవు వినాలి. నా నోరు మూత్తావు గాని... లోకం' అంటూ మొదలు పెట్టాడు. ఆ మాటలు ఇంకా వినాలనే కుతూహలం కొలది వర్షాన్ని లెక్క చేయకుండా నిలబడ్డాను.

"లచ్చి నీవు నా గుడ్డలుతికే చాకలివి తెల్సిందీ... నేను కూడుతింటా... కోడి కెలికినట్లు కెలికి పెట్టా; ఆ కంచంలోనే నీవూ తినాలి. నోరెత్తావా చంపేత్తా... అదే అమృతం నీకు. నేను కల్లు తాగొత్తా నోరెత్త కూడదు. నేను సంసారాన్ని నడిపేవాడిని. నీవు ఆ బండిని లాగేదున్నవు..." నీకు పేరువుంది నేను పిలవను "ఓసేయ్"...దున్నపోతా, ఎద్దా, గాడిదా అంటూ పిలుస్తా, నీవు...ఊ...ఊ అంటూ రావాలి. లచ్చి కొంచెం ముందుకొచ్చి నిలబడ్డది ధైర్యంతో.

"నిజం చెప్పు మరి... నేను నీకు ముడెట్టిందెందుకనుకున్నావ్. భార్య అంటే ఇంతే... సూక్ష్మం తెల్సుకో నా... నేను లేకపోతే మన బుల్లోడు ఎట్టొత్తాడు, మా అయ్య లేకపోతే నేనెట్టొత్తాను" ?

"నేను ఒప్పుకోను" అంది లచ్చి ధైర్యం చేసి. వెంకన్న తలూపాడు... ఇద్గో లచ్చి నేను చెప్పేదంతా సత్తెం, సత్తెప్రమాణకంగా చెపుతుండా... మా అయ్య చెప్పిండుగదా భార్య అంటే బానిసని, బండి లాగే ఎద్దని, మొగోడికి చాకరిచేసే పనిమనిషని... అంతేగాదు "పిల్లా".. ఇదంతా మన శాస్త్రుల్లో పెద్దోళ్ళు రాసిపెట్టింద్రు అంటూ కూలబడ్డాడు నిషా తగ్గడంతోటి."

"అయితే ఓయ్యో ఈ ఆడోళ్ళు ఏంపాపంచేసారు అంత చులకనవడానికి" అంది లచ్చి,

"ఇద్గో నేను చెప్పేదంతా మర్చి పోనావు... నాకు చేతులు లేవనుకున్నావ్ ? నేను వండుకోలేనూ ? పని చేసుకోలేనూ ? పపంచం ఏమంటుంది ? ఈ ముండా పపంచం కోసం లచ్చి... నా మాటలు సత్తెం... నమ్ము" అంటూ యథాప్రకారం సరసాల్లోదిగాడు.

భార్య అంటే ?

ఆ నాటి కాలేజి సంఘటనకు ఇది దోహదమివ్వడంతోటి మరింత చింతించాను. అజ్ఞానంల్లో స్త్రీ అంటే అంత నీచబుద్ధి ప్రబలిపోయిందనుకున్నా ... కాస్త కూస్త విజ్ఞానులమనే నవనాగరికుల ధోరణి కూడా ఇలాగేవుంది. మొన్న శారదకు "నీవు నా హృదయ పీఠమున తొణికిసలాడెడు దివ్యజ్యోతివి. ప్రేమామృతమును దానంచేసే దాతవు. 'నీవు లేకపోతే నేను జీవించలేననిపిస్తుంది. నా సర్వస్వము నీ కర్పిస్తా. నిన్ను పూలతో పూజిస్తా" అంటూ యుత్తరం వ్రాసాడు ఓ చదువుకున్న మహానుభావుడు. శారద సంతోషంకొలది నాకు చూపిందేగాని అది చూచినతర్వాత వివేకులుకూడా స్త్రీ యొక్క సహజ ధర్మమును గుర్తించలేక పోతున్నారని విచారించాను. అజ్ఞానంతో వెంకన్న బానిస అన్నాడు, వివేకంతో ఆయన దైవమన్నాడు. హృదయమని నెత్తి నెక్కించుకున్నాడు. కాని స్త్రీకి సృష్టియందుగల ప్రకృతి సహజస్థానం, బాధ్యతలు ఎవరు గుర్తించలేకపోవడం శోచనీయం.

ఇదంతా ఇటుంచి, తన జీవితం చాలవరకుగడపి స్వానుభవం సంపాదించిన శాస్త్రిగారు నేను వెళ్ళే సరికి "ఏమేవ్ చెవిటిముఖమా" అంటూ కేకవేసాడు భార్యను. ముఖప్రీతికోసం నవ్వలేకనవ్వాను. అంతటితో ఆపితేబాగుణ్ణు "అది ఓ ఎద్దు" ఈ కాలం మాలచదువులకు ఆస్కారమిచ్చి శాస్త్రాలను మంట కలుపుతున్నారు. 'భార్యకు పతియేదైవ'మన్న రోజులు మాయమయ్యాయి" అంటూ ప్రసంగం మొదలు పెట్టేసరికి ఆగలేక "అమ్మ పిలుస్తుందని" సాకు చెప్పి తప్పించుకున్నాను. శాస్త్రి గారిని మరచినా, నిన్నటి రంగారావు ధోరణి గుర్తుకొచ్చినప్పుడు నవ్వలేక నవ్వాను. ఆయన ముద్దుగా "డార్లింగ్" "షిషీ" అంటూ సంబోధించాడు సతీమణి సుశీలమ్మను.

"నేను సీమనో రాజ్యానికి ప్రభువును, సంఘము నియమించిన నిరంకుశ పరిపాలకుడను. సంసార రథము నకు రథికుడను, గృహమునకధికారిని. మరినీవో... నా సేవకురాలవు, హక్కులులేని బానిసవు, సంసార రథమును లాగెడుగుర్రము. నా కామాన్నితీర్చే యంత్రానివి... నా వంశ వృద్ధికి సృష్టించబడ్డ విగ్రహము" అంటూ శాసించే ఓమిత్రుడు "యధార్థస్థానం" అంటే ఏమిటండోయ్ అన్నాడు.

"మీరు పొరబడుతున్నారు. మీరు ప్రభువులైతే ఆమె మంత్రి అని, మీరు రథికులైతే, ఆమె సారధని, గృహాన్ని పావనంచేసి, లక్ష్మికి ఘనస్వాగతములిచ్చే గృహలక్ష్మి యని గుర్తించాలి. అదే యధార్థస్థానం అవుతుంది" అన్నా.

ఆయన అపజయాన్ని సహించలేక, వినోదంకోసం, విజ్ఞానాన్ని వృధాపరచే ఓ సోదరవిద్యార్థి "సంఘంలో పురుషుడు సాధించగల్గిన కార్యాలు స్త్రీలు సాధించలేరు" అన్నాడు చిలిపిగా.

పురుషుని, మానము, గౌరవమును నిలబెట్టి, సాంఘిక సేవకు సంసిద్ధుని చేయు ఉత్తమురాలు స్త్రీ. ఆ నాడు గౌరవరక్షణార్థము అగ్నిగుండమున కుఱుకకలిగిన "పద్మిని" భారత స్త్రీ; అవినీతి, అత్యాచారములు, మూర్ఖ్యానినను, అసిధారా దీక్షను వీడని "శకుంతల" భారతస్త్రీ; ఆకసము విఱిగి తలపై బడినను తన యుద్దేశమునుండి పదస్థలన మెఱుగని "సావిత్రి" భారతస్త్రీ అని స్మృతికి తెచ్చిన తరువాత మిత్రుడు తన అంగీకారాన్ని వెలిబుచ్చాడు.

స్త్రీని అధమురాలి గాను, దైవంగాను చేయడంకంటే, పురుషుడు, స్త్రీ సర్వకార్యములు సక్రమముగా నెరవేర్చి, దేశ భావిభాగ్య సంపదలకు, పురోభివృద్ధికి, సంఘనిర్మాణానికి పురుషునకు తోడ్పడగల మహా శక్తిఅని గుర్తించుట యుత్తమం.

ఇదంతా విన్న భాగ్యలక్ష్మి "వివేకంతో స్త్రీకి సంఘమందుగల సహజస్థానాన్ని అందజేయ గలిగిననాడే పురుషుడు ఎట్టి కార్యనిర్వాహణమునకును వెనుదీయనవసరంలేదు" అంటూ నొక్కి చెప్పింది ఉత్సాహంకొలది బల్ల బ్రద్దలుచేస్తూ.

పాపాయి

"రాజశ్రీ"

సాగవోయి!
సాగవోయి!
భరత పసిపాప?
రత్నకుల దీప.

నీలేత బుగ్గలో
నీహాస పటిమలో (నీబోసి నవ్వులో)
నిర్మలంచేభావాలు
నిల్చెనోయి.
నీ అమాయక స్వరూపంబులో
సత్యకల్పనలు సాగునోయి

ఈనాడు బాలుడవు
రేపటికి పావడవు
ఉయ్యాల పాటలో
ఊగుచుండుట కాదోయి
దేశ మాతకు చేయెత్తి
జోహారు చేయవోయి.

నీమాత నిజధర్మ నిర్మలస్ఫూర్తి
అసమాన సుమనోజ్ఞ సువిశాలకీర్తి
ఋజువు చేయగ రావోయి
ముందంజ వేయ వోయి.
తరతరాల నీచిన్నిపల్కులలో
కలుకునోయి నీభావిసూచనలు

అమ్మ కౌగిటిలో
అల్లారు ముద్దుగా
నిరతం బధిష్టించు
నిత్యకల్యాణివోయి.

బహుమానం



శ్రీమతి టి. కృష్ణవేణిగారు.

"రమా - రమా"

"వోయ్. యేమిటండీ..."

"నీకోమాట చెప్పాలి, త్వరగా రా అని కేకవేశాడు."

రమేష్ పిలుపువినగానే కాఫీకప్పుతో వచ్చింది రమ. "రమా! ఈరోజు మా కాలేజీలో నాటకం వేస్తున్నారు. అందులో నేనుకూడా ఒక పాత్రవెయ్యాలి. నేను వచ్చేటప్పటికి కొంచెం ప్రొద్దుపోతుంది. జాగ్రత్తగా వుండుసుమా. ఇది పల్లెటూ రనుకున్నావేమో. హైదరాబాదు పట్నంలో దొంగలు జాస్తిగా వుంటారు. ఎవరైనావచ్చి తలుపుతియ్యమంటే తీసేవ్" "ఓస్ అంతమాత్రం తెలీదుటండీ, యెంత పల్లెటూరి దాన్నయినా. ఇన్నిరోజులనుండి మీరు ఇక్కడ వుంటున్నారు యెప్పుడూ పెన్నులూ మనీపర్సులూ పారేసుకుంటూ వుంటారు కాని - పైగా నన్నే తెలివితక్కువ దానికింద కట్టేశారు" అంది రమ. "సరే నీ యిష్టం నేచెప్పేదేదో చెప్పేశా. నేవెళుతున్నా తలువేసుకో" అంటూ రమేష్ వెళ్లిపొయ్యాడు.

రమేష్ హైదరాబాదు సిటీకాలేజీలో యమ్.ఎ. చదువుతున్నాడు. 22-సంవత్సరాల యువకుడు. రమేష్ తలిదండ్రులు చిన్నతనంలోనే చనిపోవటంవల్ల మేనమామ అయిన సుబ్బయ్యగారే పెంచి తన కూతురు రమనుఇచ్చి వివాహంచేశారు. వాళ్లకు కూడా ఒక్కతే కూతురు. భూములమీద బాగా రాబడి వస్తుంది. దానితో పల్లెటూరులో జీవనంచేస్తున్నారు. రమేష్ శెలవల్లో అత్తవారి వూరు వెళ్లినప్పుడు పిల్ల పెద్దదయింది దాన్నికూడా తీసుకెళ్లి అక్కడే కాపరం పెట్టమన్నారు అత్తగారు మామగారు. అతని చదువు పూర్తయి వుద్యోగం దొరికేదాకా సంసారానికయ్యేఖర్చు పంపుతానన్నాడు మామగారు. వాళ్లమాట ప్రకారం హైదరాబాదులో ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకొని భార్యతో కాపరంపెట్టాడు రమేష్. రమేష్ వెళ్లగానే రమ తలుపేసుకుని యేదో నవల చదువుకుంటూ కూర్చుంది. రెండుగంటల తరువాత రమ లోపలవంట చేస్తున్నది. ఇంతలో యెవరో తలుపుతట్టారు "యెవరండీ తలుపుతీయండి" అన్న బొంగురుగొంతు వినిపించింది. రమ తలుపుతెరువగానే ఒక పొడుగాటి నల్లటిమనిషివచ్చి నుంచున్నాడు. చెవులదాకా వ్రేళ్లాడే గిరజాలజుట్టూ కళ్లకు నీలిరంగు అద్దాల జోడుగలమనిషి. అతను సరాసరి లోపలికివచ్చి కుర్చీలో కూర్చున్నాడు ఇదివరకు పరిచయమున్నవాడికి మల్లే. "యెవరికోసం వచ్చారండీ" అంది రమ. అతను బొంగురు గొంతుతో "రమేష్ ఈ రోజు కాలేజీలో నాటకమని చెప్పివెళ్లాడు కదండీ! టైమయినదన్న తొందరలో సైకిలు లైటు వెలిగించుకోకండా వెళుతుంటే పోలీసులు పట్టుకున్నారు. డబ్బిచ్చి వదలించుకుందామంటే పర్సు ఇంట్లోనే మరచివచ్చాడట. తీరా అదే సమయానికి నేను వెళ్లాను. వాడికీ నాకు చాలాస్నేహం. నేనన్నా డబ్బిద్దామంటే నాపర్సు యెవరో కొట్టేశారు. అప్పుడు రమేష్ మా ఇంటికెళ్లి - మీతో యీ విషయంచెప్పి ఓ పదిరూపాయలు పట్టుకోరమ్మన్నాడు. మీరు నన్ను నమ్మరేమోనని వాడిపెన్నుకూడా ఇచ్చాడు. చూడండి" అని పెన్ను యిస్తూ అన్నాడు. రమ పెన్ను పరీక్షగా చూచింది. అది రమేష్‌దే. దానిమీద సన్నటి అక్షరాలతో రమేష్ అని వ్రాసికూడా వుంది. రమ లోపలికెళ్లి రమేష్ పర్సులోనుండి ఒక పదిరూపాయల కాయితం తెచ్చి అతనికిచ్చింది - అతను వెళ్లిన అరగంటకే రమేష్ వచ్చాడు.

"రమా ఈరోజు నాటకంలో నా పాత్రనుచూచి అందరూ ఆశ్చర్యపోయినారు. ఎవరూ గుర్తించ లేదుకూడానన్ను - మా కాలేజీ ప్రిన్సిపాల్ గారు కూడా ఆశ్చర్యపడ్డాడు నా యాక్షన్ చూచి." చొక్కావిప్పి వంకెకి తగిలిస్తూ అన్నాడు రమేష్. నవ్వుతూ - "అబ్బ అన్నీకోతలు" అన్నది, ఆమె

"కాదు రమా! నువ్వుచూస్తే - యెవరో యితను అనుకునేటానివి. అది సరేలేకాని రమా! యీరోజు ఒక తమాషా జరిగింది. నాటకం పూర్తవగానే మేమంతా హాల్లో కూర్చొని టీ త్రాగుతున్నాం. ఇంతలో ఒక నల్లటిగిరజాలతను నా ప్రక్కనేవచ్చి కూర్చున్నాడు. అతను పదేపదే "మీ బుష్‌కోటు బాగుందండీ. ఎక్కడ కొన్నారండీ -" అని అడుగుతూ నా బుష్‌కోటు పట్టుకుని చూడడం మొదలెట్టాడు. కొంచెం సేపయింతరువాత అతనులేచి వెళ్లిపోయినాడు. అతను వెళ్లగానే చూచుకుంటే నా పెన్నులేదు. ఇదేమిటని జేబులన్ని వెతుక్కున్నా. ఇంతలో నాస్నేహితులందరూ చెప్పారు. నా ప్రక్కన కూర్చున్న అతను చాలా పెద్దదొంగ. పర్సులూ పెన్నులూ కొట్టేయడంలో అందెవేసిన చెయ్యి. అదే అతని వృత్తి. అతను వచ్చాడంటేనే మాకుభయం అని చెప్పారు. 'నా పెన్నుపోతే పోయిందిలే కాని మనయిల్లుకనుక్కొని నీ దగ్గరకువచ్చి నా పెన్నుచూపి - యేమయినా డబ్బులు పట్టుకెళ్లాడేమోనని భయమేసి త్వరగా ఇంటి కొచ్చేశా. అల్లాంటిదేమీ జరగలేదుకదా'' అన్నాడు. "భలేవారేలెండి; యెవరో పరాయివాళ్ళొచ్చి డబ్బడుగుతే ఇస్తానుటండీ ఎంత మీ పెన్నుచూపినా నేనేం తెలివితక్కువ దాన్ననుకున్నారా" అంది రమా! ... "ఓ-చాలా తెలివిగల దానివేలేకాని, నీ ముఖవైఖరి చూస్తే యేదో జరిగినట్లుగానే యుంది. నిజంచెప్పు రమా! వెధవడబ్బు పోతేపోయింది"

"నేనెవరికి డబ్బివ్వలేదంటే నమ్మరేం" అంది రమ. "వాడువచ్చి డబ్బు తీసుకెళ్లాడని, రుజువు పరుస్తేనో" అన్నాడు రమేష్.


"రుజువు పర్చండి; తరువాత ఆలోచిద్దాం" అంది రమ నిర్లక్ష్యంగా.

"అయితే వినురమా ఇందాక వచ్చిన గిరజాలతణ్ణి నేనే. నేను చాలా తెలివిగలదాన్నని, యెప్పుడూ కోతలు కోస్తుంటావ్. ఏదో ఆ తెలివి చూద్దామనివచ్చా. అదికాక నాటకంలో నేనువేసిన వేషంకూడా అదే. నేను కనుక సరిపోయింది. ఇంకెవరైనా పరాయివాళ్ళయినా ఇంతేకదా. పైగా అడిగినా కూడా నిజం చెప్పవు."

"అదే కాదుటండీ నేననడం పరాయివాళ్లకెవరికీ డబ్బివ్వలేదని, అసలు మీరు రాగానే నేను గుర్తించా. మీరు సరాసరి పరిచయంగల మనిషల్లే లోపలికొచ్చి కూర్చోడం, బొంగురు గొంతుగామార్చి మాట్లాడటానికి మీరుపడ్డ అవస్థ - మీసైకిలు పోలీసులు పట్టుకుంటే, సైకిలు అక్కడేవుంచి, ఇంటికొచ్చి డబ్బు పట్టుకెళ్ళవచ్చుకదా అతన్నెందుకు పంపేవారు - తరువాత మీరు మొహానికి వేసుకున్న రంగు కొంచెం కొంచెం చెమటచే చెరిగిపోయింది - అంతా నేను చూస్తూనే యున్నాను. మీమగాళ్ళు యెంత వేషం మార్చుకున్నా, మేంవెంటనే గుర్తుబట్టగలం" అన్నది. రమేష్‌కు రమచెప్పిన మాటల్లో యేమీ నమ్మకం కలగలేదు. ఇదంతా కల్పితకథ అనుకున్నాడు.

హేళనగా రమేష్ "రమాదేవిగారూ! మీ తెలివితేటలకి సంతసించాంకాని యేదయినా నిదర్శనం చూపండి చూద్దాం" అన్నాడు.

రమకూడా హేళనగా అంది, "ఓహో రమేష్ బాబుగారూ! మీ తెలివిని కొంచెం బయటపెట్టి ఆ నోటును పరీక్షించి చూడండి మీకే తెలుస్తుంది యెవరితెలివి గొప్పదో. మీవేషానికి ఆ పదిరూపాయలూ బహుమానంగా ఇచ్చా తెలుసా," అంది రమాదేవి. రమేష్ జేబులోనుండి నోటుతీసి పరీక్షగా చూచాడు. దాని చివరన చాలా సన్నటి అక్షరాలతో బహుమానం అని వ్రాసివుంది. అదిచూచి ఆశ్చర్య పోయినాడు రమేష్. రమ అతనివేపు గర్వంగా చూచింది.





జీడిపప్పు కజ్జికాయలు చేయువిధానము.

సవాశేరు జీడిపప్పు నేతిలోవేయించి దంచవలెను. పావుశేరు పంచదారదంచి, ఏలకులపొడి, దంచినజీడిపప్పు వేసి కలపవలెను. పావుశేరు బొంబాయిరవ్వలో చిటికెడుఉప్పు, నీళ్లుపోసి కలిపి నానబెట్టవలెను. ఒకగంట నానినతరువాత రోటికికొంచెము నెయ్యిరాచి దంచవలెను. మెత్తగాదంచి చిన్న చిన్న అప్పడములు చేయవలెను. అప్పడములు చేయునపుడు మైదాపిండిలో అద్దవలెను. కజ్జికాయల బల్లకు చుట్టూరనెయ్యిరాసి దానిలో అప్పడమువేసి, కలిపినజీడిపప్పు పొడివేసి వత్తవలెను. బాణలిలో నెయ్యిపోసి పొయ్యిమీదపెట్టి కాగినతర్వాత కజ్జికాయలువేసి వేయించవలెను.

చిట్టి చేగోడీలు చేయు విధానము

1 శేరు బియ్యము ½ శేరు పెసరపప్పు (పొట్టులేనివి) కలిపి మెత్తగా పిండివిసరి జల్లెడపట్టవలెను. విసిరినపిండిలో 15 తులముల వెన్న, దానికితగినవుప్పు, కారమువేసి చన్నీళ్లుపోసి ముద్దలాగా కలపవలెను. చిన్న చిన్న చేగోడీలుచుట్టి, నెయ్యిబాగా కాగినతరువాత దానిలోవేసి ఎర్రగావేయించవలెను. ఇవి గుల్లవిడిచి తినుటకు చాలా రుచికరముగ నుండును.

కోళ్లపూడి అన్నపూర్ణమ్మ.

పాటోళీ:

దీనిని తయారుచేయుటకు ముందుగా శనగలు నానబోయవలయును. కావలసినన్ని తీసికొనవచ్చును. ఒకరోజు గడిచినతరువాత చూచినయెడల ఆశెనగలు బాగుగానాని కొన్ని మొలకలుకూడ వేస్తాయి. అప్పుడు వాటినితీసి రుబ్బవలయును. (మెత్తగా రుబ్బకూడదు) నూనె ఒకబాణలిలో పోసి పొయ్యిమీద వుంచి బాగుగా కాగబెట్టవలయును. బాగాకాగినతరువాత రుబ్బినపిండిని పలకలగా చిన్నముక్కలుగాచేసి అందులోవేసి బాగుగాత్రిప్పుతూ వుండవలయును. నూనెమాత్రము చాలాతక్కువగా నుండవలయును. కొంతసేపటికి వాటిని తీసివేయవలయును. వీటిని చిరుతిండివలెగాని, భోజనమునందుగాని వాడవచ్చును. దీనిని 'పాటోళీ' అందురు.

గులాబి పూల్

ఈ వంటకము చాల పూర్వమైనది. మొదటగా మైదాపిండి తీసికొని తడిపిపెట్టవలయును. వీటికి గులాబిపూల్ ఆకారాలు రావటానికి చిన్న గొట్టాలుంటాయి. ఈ తడిపినపిండి దానిలోవేసి తీయాలి. ఇంతకుపూర్వము పొయ్యిమీద బాణలిపెట్టి నూనెకాచాలి. కాచిననూనెలో మైదాపిండితో చేసిన పూలువేసి వేగనీయాలి. అన్నివేగినతరువాత పంచదార మరొకబాణలిలో పొయ్యిమీదపెట్టి బాగా పాకం వచ్చేటట్లు చేసినతరువాత వేగినవాటిని దానిలోవేసి తీయాలి. అప్పుడు పంచదార దానిని అంటుకొంటుంది. తింటేతీపి: అదే గులాబిపూల్.

పాళ్ళు: మైదాపిండి: 1 ఏబులము, పంచదార: రెండు పంపులు.

బొడ్డుపాటి మహాలక్ష్మమ్మ.

బ్రతుకు తెరువు

---o---

మనదైనిక ఆహారమునందలి లోటును పూడ్చగలది పాలు. కాబట్టి ఆవు పాలను అమృతమన్నారు పెద్దలు. మనదేశములో పశుసంపద విస్తారముగానున్నను వైనముగా పాడిచేసుకోక పోవడంవలన బిడ్డలకు, పెద్దలకు కూడ చాలినన్ని పాలు లభించడము లేదు. అంతేకాక పాడిచేయడం, పద్ధతియైన పరిశ్రమగా అభివృద్ధి చెందకపోవడం కూడ సామాన్య ప్రజానీకానికి మంచిపాలు అందుబాటులో లేకపోవడానికి కారణము.

పాడి పరిశ్రమ చాల లాభకరమైనది కూడాను. పశువులిచ్చే పాల ఖరీదులో ముప్పావు భాగమునకుమించి పశువుల పోషణకు వినియోగించకూడదు.

శేరు 1 కి ఎనిమిదణాలు ఖరీదుగల 6 శేర్లపాలను ఒక పశువు పిండినచో దాని పోషణకు రోజు 1 కి రు 1-8-0 ఖర్చు పెట్టవచ్చును. కాని బాగా మేపిన పశువు 12 శేర్ల పాలనుకూడ పిండుటకలదు. అట్టి పశువుకు దినమునకు రు 3-0-0 మేతకు, పోషణకు వెచ్చించిన చాలును.

పాల అమ్మకమువలన రాబడియేకాక పుట్టిన దూడల నమ్మటవలనకూడ ఆదాయము లభించుచున్నది. మంచి పుట్టుకగల దూడ అయియుండి బాగా 10 నెలల పాటు పెరిగితే కనీసం రు 40-0-0 లకైనా అమ్ముడుబోతుంది.

పశువుల పేడమూలకంగాకూడ ఆదాయమున్నది. చిన్నగుంట త్రవ్వి పేడ నందులో నిలువచేసినచో ఎరువగును. దానిని అమ్మవచ్చును. పేడతో వరిపొట్టు కలిపి పిడకలుచేసి ఎండబెట్టినచో ;వానిని వంటచెరకుగా నమ్మవచ్చును. ఈవిధంగా పేడవలన నెలకి రెండు మూడు రూపాయిలు ఆదాయముండును.

పశువు చెక్కుచెదరని మూలధనము. దూడలనమ్మటవలన వచ్చు ఆదాయం మూలధనానికి పెంపకంగా పరిగణించవచ్చును. పాలు, పెరుగు, వెన్న అమ్మకం వలన లభించుధనము పశువు, దూడల పోషణ వ్యయమునకుపోను చాల లాభించును.

కాని పాడిచేసే సందర్భమున కొన్ని విషయాలు గమనించాలి. బాగా పాలు పిండే పశువులను కొనాలి. ధరకు లోభించితే నష్టానికి పాలుకావలసివస్తుంది. పశువులు బాగా పాలుపిండేవి కానిచో అవి పిండేపాలఖరీదుకంటె వాటిపోషణ ఖర్చు అధికంగా నుంటుంది. వాని దూడల తీరుకూడ చక్కగా నుండకపోవుటచే దూడలనమ్మట వలన మంచి ఆదాయము లభించదు. నాలుగు పాడి కుపకరించని పశువులను పోషించుటకంటె ఒక మంచిపశువును కొని పోషించుట చాల లాభకరం.

చివుకుల లక్ష్మీకాంతమ్మ.

---o---

ఇంటిపనులలో మెళుకువలు

——(o)——

గృహనిర్వహణ—సాధారణ ప్రమాదాలు

ప్రథమచికిత్స

నాగరికత హెచ్చిపోతున్నకొద్దీ మనం సుఖజీవనానికి అలవాటు పడిపోతున్నాము. అందుకొరకు అలవరచుకున్న సాధనాలుకూడా, ఎన్నో అమర్చబడ్డాయి. అయితేమటుకు ఏమిటిలాభం? నేడు పూర్వంకంటే ఎక్కువ ప్రమాదావస్థలకు మనం గురియగుచున్నాము. గృహనిర్వహణంలో ఎన్నో ప్రమాదాలు సంభవిస్తూంటాయి. నిత్యజీవితంలో ఈ చిన్న చిన్న ప్రమాదాలనుండి, రక్షించుకోవలసిన బాధ్యత మనమీద యున్నది. ప్రమాదంలోనున్న ప్రాణిని రక్షించి, వైద్యసహాయం పొందాలంటే, ప్రతి వ్యక్తి - ముఖ్యంగా ప్రతిగృహలక్ష్మి ప్రథమచికిత్స నేర్చుకొనితీరాలి. హఠాత్తుగా ఏదైనా ప్రమాదం జరిగితే నెత్తీనోరూ బాదుకుంటూ, కాలుకాలిన పిల్లిలా పరుగులెత్తితే లాభంలేదు. ధైర్యముతో ప్రమాదంలోవున్న వ్యక్తికి, వైద్యసహాయం వచ్చేలోపుగా, ప్రథమచికిత్సచేసి, ప్రమాదావస్థనుండి తప్పించాలి.

ఐతే, ఎంతమందికి ఈ ప్రథమచికిత్స తెలుసుననేదే, ప్రశ్న. ముఖ్యంగా బాల బాలికలు, ఇంటి దగ్గరనిత్యం వంటలోను, గృహనిర్వహణలోను సతమతమయ్యే గృహిణీ, ఈ ప్రథమచికిత్స నేర్చుకొనితీరాలి. లేకపోయినట్లయితే నిర్నిమిత్తంగా, చేతులారా ప్రమాదాలకి లొంగిపోయి, ప్రాణాలు మృత్యుదేవతకి బలి ఇచ్చిన వారౌతారు. ఇప్పుడు పాఠశాలల్లో మానవశరీర శాస్త్రంతోపాటు ఈ ప్రథమచికిత్సకూడా పాఠంగా చెబుతున్నారు. ముఖ్యంగా Scouts, girl guides కు ఈ ప్రథమచికిత్స నిర్బంధంగా, ఆచరణయోగ్యంగా నేర్పుతున్నారు.

ప్రథమచికిత్స తాత్కాలిక చికిత్స. వైద్యసహాయం వచ్చేలోపుగా ప్రమాదావస్థనుండి ప్రాణాలను రక్షించేందుకు ప్రథమచికిత్స చేయవలయును. ఈ చికిత్స చేయువారు ముఖ్యంగా గమనించవలసిన కొన్ని సూత్రాలున్నాయి.

(1) వైద్యుడు వచ్చేలోపుగా ప్రమాదావస్థనుండి, ప్రథమచికిత్సద్వారా, ప్రాణాన్ని కాపాడాలి

(2) అపాయమునకు కారణమైన పరిస్థితులనుండి ప్రాణిని రక్షించాలి.

(3) రక్తస్రావంకగ్గే దెబ్బతగిలితే వెంటనే ఆ రక్తస్రావాన్ని అరికట్టేందుకు ప్రయత్నించాలి.

(4) చెయ్యో, కాలో విరిగినట్లయితే, ఆ విరిగిన భాగాన్ని మనిషికి నొప్పిలేకుండా వుండే మోస్తరుగా యథాస్థానంలో నుంచాలి.

(5) దెబ్బతిన్నమనిషికి, ధారాళంగా గాలితగిలేలా చూడాలి. వెచ్చగనో, లేక చల్లనిప్రదేశంలోనో ఆ గాయపడిన మనిషిని వుంచవలసి వస్తే, ఆ సదుపాయాలుకూడా ఏర్పరచాలి.

(6) ప్రథమచికిత్స చేసేమనిషి, గాయంతగలడానికి కారణం, దెబ్బ ఎటువంటిదో జాగ్రత్తగా పరిశీలించి తెలుసుకోవాలి.

సాధారణంగా కాలుజారి పడి, కాళ్లుచేతులూ విరగడం, (Fracture), కట్టుకున్న బట్టలకు మనకుతెలియకుండా నిప్పు అంటుకోవడం, వేడినీళ్లు, వేడినూనె పడి బొబ్బలెక్కడం, కాళ్లూ చేతులూ కాలడం, హఠాత్తుగా ముక్కుమ్మట రక్తంకారడం, ఇట్టివేవైనా ప్రమాదాలు సంభవించినప్పుడు రక్తస్రావం కలగడం, నీటిలో మునిగిపోయి చనిపోయే ప్రమాదాలు, తేలుకాటు, పాముకాటు - ఇంటువంటి ప్రమాదాలు సాధారణంగా మన నిత్యజీవితంలో జరుగుతూనే వుంటాయి. అటువంటప్పుడు ప్రాణిని రక్షించి, వైద్య సహాయం పొందాలంటే ప్రథమచికిత్స నేర్చుకొని తీరాలి.

కట్టుకున్నబట్టకు నిప్పంటుకొని, చనిపోవుచున్నారనే వార్తలు మనము తరచు వింటూనే యున్నాము. అటువంటి ప్రమాదాలనుండి రక్షించి, ప్రాణాలు కాపాడాలంటే ఏంచేయాలి? ఒక కంబళి తీసుకొని - లేకపోతే ఏదైనా దళసరి దుప్పటి తీసుకొని, మంటలో చిక్కుకున్న మనిషికీ, మీకూ మధ్య అడ్డంగా పట్టుకోవాలి. తరువాత ఆమనిషిని క్రింద (నేలమీద) పరుండేలాచేసి, మీవద్దనున్న బట్టనుకప్పి, ఇటూ అటూ మంటలు ఆరిపోయేవరకూ పొర్లించాలి.

ఎప్పుడూ కూడా బట్టలంటుకున్నప్పుడు పరుగెత్తకూడదనే విషయం ముఖ్యంగా అందరూ గమనించాలి. పరుగెత్తినప్పుడు గాలివల్ల మంటలు ఎక్కువైపోతాయి. చాలమందికి ఈ విషయం తెలియక, భయమువల్ల ఏమి చేయాలో తోచక, అటునిటు పరుగెత్తి మరీ ఎక్కువ ఆపదలో చిక్కుకుంటారు.

(సశేషము)

యం. సుశీల.


—(o)—

మామిడి పండ్లు

మండు వేసంగి, వసంతఋతువు మామిడిపండ్లు మధురములయినవని అందరకును తెలియును. వృక్షముయొక్క ప్రతిభాగము నుపయోగించును.

భక్షించుటకు, భుజించుటకు పలువిధములయిన పూరగాయలు, పచ్చళ్లు, వరుగులు, షరబతులు, మామిడితాండ్ర, మధురములను తయారుచేయు విధములను వ్రాసి మాకుపంపిన వారిపేర్లతో మాగృహలక్ష్మి పత్రికయందు ప్రచురింతుము.

మరియు గృహవైద్యమునకుకూడ వృక్షముయొక్క వివిధభాగములు నుపయోగపడును. మందులుగ చేయు యోగములున్నూ, నివారణగు వ్యాధులనుకూడ వివరముగ పేర్కొనుచూ వ్రాసిపంపవచ్చును.



బొక్కెనాకు

బొక్కెనాకు పిడికెడు శుభ్రముగా నీటకడిగి ఆవిరియందుంచి రసముతీసి, ఒక చంచా వంతున పురిటిబిడ్డ మొదలు, చంటిబిడ్డవరకు (మూడేండ్ల బిడ్డ) శీతలమువలన వచ్చే, పడిశం, పక్కలెగరవేయుట, మొదలగునవి కలిగినప్పుడు ఈరసము మూడు పూటలు వేసినయెడల పైనచెప్పిన బాధలు నిర్మూలించును. కుక్క తులసి కూడా ఇదే ప్రకారముగా చేసి బిడ్డలకు వాడవచ్చును.

ఉబ్బసము (ఆస్తమా)తో భాదపడువారు, ఏ యొక్క ఔషధమునకు ఇంజక్షన్‌లకు కుదరని యెడల, తగినంత బొక్కెనాకు తెచ్చి నీటకడిగి శుభ్రపరచి ఒక ఏలక్కాయ, ఒకలవంగం, సన్నరాష్ట్రి ముక్కఒకటి, అన్నీ ఆకులతో కలియవేసి రోటిలోవేసి దంచి ¼ అళాకు రసము తీయవలెను. అటుల రసము రాకున్న యెడల ¼ అళాకు వేడినీరు పోసి దంచుకోవచ్చును. తర్వాత శుభ్రమైన తెల్లని వస్త్రములో వేసీ వడియపోసి ప్రతిపుదయం, సాయంత్రం. ¼ అళాకు రసము పుచ్చుకొని, ½ అళాకు చల్లని ఆవుపాలు, అంటే కాగనిపాలు, తీసుకొనుచుండిన యెడల, వుబ్బసము నెమ్మదగును. ఆహారము పుచ్చుకొన్నపుడు కలుగు ఆయాసము కూడా లేకుండ బాధ నివారణ యగును.

బొక్కెనకాయలు

బొక్కెనకాయలు తెచ్చి ఎండబెట్టి, బాగా ఎండిన తర్వాత, మెత్తగా చూర్ణము చేసి, ఒకసీసాలోవేసి భద్రపరచుకొని, పొడి దగ్గుతో బాధపడువారు, ఒకచంచా

చూర్ణమును ఒకచంచా తేనెతో కలిపి వుదయం, సాయంత్రము సేవించిన యెడల పురాణ దగ్గులు కూడా నిమ్మళించును. బాధనివారణ యగును. వృద్ధులకు మిగుల నుపయోగమైనది.

ఉల్లిపాయల హల్వా

చాలరోజులు పుబ్బసము దగ్గుతో బాధపడి, చాల బలహీనమై, నిస్త్రాణతో వుండువారు, ప్రతివుదయం వుల్లిపాయల హల్వాను సేవించిన, దేహమునకు బలము నిచ్చును. దగ్గుతగ్గును. శ్లేష్మము సులభముగ వెడలును.

హల్వాచేయు విధానము :-సీమ బాదంగింజలు మూడును ఎఱ్ఱమన్ను నీళ్ళలో రాత్రివేసి నాననిచ్చి, ఉదయం తీసి తోలుఒలచి శుభ్రపరచి, తెల్లమిరియాలు మూడు వేసి మెత్తగా నూరి యుంచవలెను. 2½ పలం తెల్లగెడ్డలు (ఉల్లిపాయలు) పొట్టుఒలచి శుభ్రపరచి, ఒక అఛాకు మంచి ఆవుపాలలో, బాగా మెత్తపడునట్లు వుడికించవలెను. వుడికిన తర్వాత నూరి వుంచుకొన్న బాదం వుండను వేసి 5 నిముషములు వుడకనిచ్చి చిటికెడు కుంకుమ పువ్వు, ఒకపలం చీనాకలకండ, లేక పంచదార, అరపలం తేనెవేసి పది నిముషములు వుడికిన తర్వాత, తీసి ప్రతివుదయమున్ను తప్పక సేవించిన యెడల, శక్తిహీనత, కాళ్లు, చేతులు, చచ్చుపడినట్లుండుట, మొదలగునవి లేక, దేహమునకు శక్తి నిచ్చుననుటకు సందేహములేదు.

ఎమ్. ఆర్. సీతమ్మ

చర్మవ్యాధులకు

పచ్చకర్పూరము	...	...	రు. 0-1-0
ముద్దకర్పూరము	...	...	,, 0-2-0
కవిరి (కాసు)	...	...	,, 0-1-0
మిరియాలు	...	...	5 గింజలు
యాలకకాయలు	...	...	5

పైచెప్పిన వస్తువులను మెత్తగా పొడిచేయవలెను. మెత్తనిపొడిగాయైన దానిని వెన్నతో కలిపి నూరవలెను. ఇది గజ్జి, చల్దిపొక్కులు, కురుపులు మొదలుగాగల చర్మవ్యాధులను నివారించును.

యస్. జయలక్ష్మి


చర్మబాధలకన్నిటికీ

సైబాల్



చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు మొదలైన వాటిని కుదర్చడములో అద్భుతంగా పనిచేస్తుంది.





బిడ్డల ఆరోగ్యమునకు

ప్రసిద్ధిచెందినది:

రమణీస్

బేబిగ్రైప్



తయారీదార్లు:

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కో., మధుర.

డిస్ట్రిబ్యూటర్సు:

సీతారామా జనరల్ స్టోర్సు ఏజెన్సీస్ - విజయవాడ, శికింద్రాబాద్,
బరంపురము (గంజాం), బొంబాయి.





4 - వ రంగము

పురుష వేషంబున ముక్తాంబ. రుద్రదేవుడు.

ము - రుద్రదేవా! బహుకాల సందర్శనం బయ్యె; నన్ను మరచితివి గాబోలు.

రు - ఎంతమాటంటివి! నేనునిత్యము వచ్చుచునే యుంటిని. నీదాసీలు నన్నాటంక బెట్టుచుండిరి యేమిసేతును? నిరాశతో మరలి పోవుచుంటిని.

ము - పోనిమ్ము దానికేమిగాని రామయామాత్యుని మాయోపాయంబు లేమియు మన కనుకూలింపలేదు; రాయలు సైన్య సమేతముగా వచ్చి యాదిల్ షాహా నోడించినాడు. యీ దుర్గంబు కూడ ముట్టడింపవచ్చును. తమ్ము దాము రక్షించుకొనలేని వీరు మనల నేమి రక్షింపగలరు?

రు - కాంతా! మాప్రయత్న లోపము లేదు. దైవ ప్రాతికూల్యము వలననే యీ కార్యమునకింత విఘ్నముగల్గె. పాపము రామయ్యామంత్రిసైతము చింతింపుచున్నాడు సుమీ:

ము - అవును అందుకనే మనమిటనుండి పోవుదమని నా యుద్దేశ్యము.

రు - రాయ లిప్పుడు మనల బట్టుటకే వచ్చినాడు. మనమెక్కడకేగిన నక్కడకే తెంచి నిర్బంధించును.

ము - మనమిదివరలో వారికనేక విధంబుల యాగ్రహము గల్గించి యున్నాము. ఇంకను యట్లే గావించినచో వారి కగ్నిలో యాజ్యంబు బోసిన తెఱంగగును, గావున వారిని శాంతింప జేయుట యుక్తము.

రు - అదెట్లు సాధ్యమగును?

ము - నీవు సాయపడినచో తప్పక సాధ్యమగును ?

రు - సుందరీ! సందేహమేల జెప్పుము.

ము - నేను క్షమార్పణ గోరుచు నొకకమ్మ లిఖించి యున్నాను. నీవద్దానిని గొని పోయి యారాజేంద్రున కొసంగిరావలెను, యిది నీకేమైన గష్టమా?

రు - (భయముతో) కష్టమే. యిదివరలో వీరి కనేకాపదలు గల్గించియున్నాను. నన్ను ప్రాణంబుతో విడతురా ?

ము - వీరాగ్రేసరా ! నీకంతటి ప్రాణభయ మగుచో బోవలదు. నీవు వీరాలాపంబు లాడుటచే నిన్ను బొమ్మంటినిగాని భీరుండ వనుకొనలేదు. అట్టిధైర్య, సాహసంబులా విజయసింహునకే చెల్లు. గర్భశత్రువులతో గూడిన సభాంగణమున నెట్లు వాగ్రుచ్చినాడో వినలేదా ? పోనిమ్ము నేనేబోయెద.

రు - కాంతా ! యీ యెబోటుల కన్ననుగాఢంబగు నీమాటలచే నాహృదయ మారాటము చెందుచున్నది. తెమ్ము నేబోయివత్తును. నాకై మీరు విచారింతు రేమోనని సందేహముగాని, నిజముగా నాకు భయముచేతగాదు.

ము - పొమ్ము రుద్రదేవా, ఆ రాజేంద్రు డత్యంత కరుణాంతరంగుడు. యెన్నియు కృత్యంబులు గావించినను, రాయ భారివైయరుగుచున్న నిన్ను బాధింపడు.

(ఉత్తరము దీసుకొని రుద్రదేవుడు పోవును)

ము - నాకీదుర్గము వీడిపోవుదనుక పురుష వేషము తప్పదు గాబోలు నేనును ప్రయాణమున కాయత్తమై యుండెద.

[తెర]

(యిరువురు తురుష్కులు ప్రవేశం)

ఒకడు - క్యారేభాయ్ ఏ గడబిడ్ క్యారే.
రెండవవాడు - క్యానై, కీనై, సబ్ గయారే.
ఒకడు - క్యా, కోన్ గయారే.
రెండవ - సునో రాయల్ క నామ్ మాలుం.
ఒకడు - మాలుంహై;
రెండవ - రాయల్ ఫౌజ్ ఆయే రాయచూర్ ఖిల్లాపకళ్ హై, తోఫల్ ఖాన్ కి పకళ్ హోయే.
ఒకడు - అరే అల్లా ! సబ్ గయే సబ్ గయే క్యాకర్తా హం
రెండవ - ధవుడ్, కర్తా హం అరేభాయి. ధవుడ్,

(పరుగెత్తుదురు)

---

5 - వ రంగము.

కృష్ణదేవరాయల దర్బార్

రాయలు. తిమ్మరుసు, యితరోద్యోగులు.

తి - (లేచి సభాసదుల నుద్దేసించి)

సభాసదులారా ! చిరకాలము నుండియు మనము గోరియున్న రాయచూరు దుర్గంబు నేటికి స్వాధీనమైనది.

(యింతలో రామరాజు, విజయసింహుడు, తిరుమలరాయలు, శంకరరెడ్డి, బంధింపబడిన రామయాదులతో ప్రవేశం)

తి - యిపుడు బద్ధులై వచ్చిన వారింగూర్చి మీకొకింత తెలియ జేయవలెను, యితడుదయగిరి దుర్గాధీశ్వరుని మంత్రి పిచ్చివాని వేసంబున నితడు మనపురిలో సంచరింపుచు జేసిన యమానుష కృత్యంబులు మీరెరింగినవే. యితడెన్ని యాపదలు గావించినను భగవత్కృపవల్ల నన్నియూ దొలిగిపోయినవి. తమ

దురంబు స్వాధీనము గావించుకొంటి మన్న గోపంబున నాకును, నన్ను గూర్చి విజయ సింహునకును, ప్రాణాపాయంబులు గల్పించినాడు. ముక్తాంబయొక్క తోడ్పాటులేనిచో నీతని ప్రయత్నము లెల్ల ఫలించియే యుండును. ఈతని కుతంత్రము లెరింగి రామరాజాదులను బంపగా వారు రామయామాత్యుని ప్రయత్నంబు లన్నియు విఫలము గావించి వీరిని బంధించుకొనివచ్చిరి. రామ రాజాదులకు నేను కృతజ్ఞుండను. యిపుడీతండును, యనుచరులును తమ స్వాధీనమై యున్నారు. వీరి కేమి శిక్ష విధింపవలెనో రాజేంద్రుడు శలవిచ్చుగాక. (కూర్చుండును)

కృ - రామయామాత్యా: ఇందులకు నీవేమి జెప్పికొందువు?

రా - రాజేంద్రా: నేలేని సమయంబున వచ్చి మా రాజ్యంబును గైకొంటిరి. అందుచేత మత్ప్రభు రాజ్యంబును మరల స్థాపింపదలంచి యిన్ని కార్యంబులాచరించితిని. యివన్నియు నే జేయరానివేమైనను, రాజభక్తి, స్వాతంత్ర కాంక్ష నన్నావేసించి, నాచే చేయించినవి. నన్నేమి జేసినను జేయుడు.

కృ - విజయసింహా: నీయుద్దేశ్యమేమి?

వి - (లేచి) సార్వభౌమా: యితడత్యంత ప్రజ్ఞావంతుడు, నిష్కళంక రాజభక్తి గలవాడు. యిట్టి మేధావంతుని ప్రాణంబులుగొనిన దేశమునకు లోపముగల్గునని నాతలంపు.

తి - విజయసింహా: దుర్గస్వాధీన సమయంబున నీవుగావించిన సాహస మత్యంత ప్రశంసా పాత్రము. రాజేంద్రుడు సంతసించి మాకు స్వాధీనురాలైన ముక్తాంబను కానుకగానిచ్చె. మరియొక వరంబేమియో గోరుకొనుము.

వి - ముక్తాంబ నొసంగినందులకు ముదమందితిని. ఉదయగిరి మీకధీనమై యున్నది. రామయామాత్యుడు మీకధీనుడు. అమ్మ త్రియుతముగా నాకుదయగిరినొసంగు డిదియే నాకోర్కె.

తి - మంచిది రామరాజా నీకు రాజపుత్రికయగు తిరుమలాంబను కానుకగానిచ్చుచున్నాము. తిరుమలరాయా: నీకు రాజపుత్రికయగు వేంగళాంబను బహుమానముగ నొసంగుచున్నాము. శంకర రెడ్డీ: నీకు సర్వసైన్యాధిపత్య మిచ్చుచున్నాము. యికనీముగ్వురి వివాహములకును వలయు సన్నాహములు గావించుడు.

కృ - తథాస్తు.

తి - రుద్రదేవా! ముక్తాంబచేయి జారిపోయినది. నీకేదేని యుద్యోగమిచ్చెదములే

(అందరు నవ్వుదురు.)

(తెర)

సమాప్తము.

ఆ ద ర్శ మి థు నం

శ్రీ చీమలపాటి
సూర్యనారాయణరావుగారు

(గత సంచిక తరువాయి)

౨

"సరా—రావడం, నాయనా—"

అని - నేను యింట్లో కాలుపెట్టినతరువాత, మామామ ప్రశ్నించారు. నేను - చిన్నగా నవ్వేసి పూరుకున్నాను...

"ఉత్తరాలు వ్రాయగా, వ్రాయగా మీకిప్పుడా తీరుబడైంది ?-" అంది మాయావిడ; అప్పుడే యెత్తిపొడుపుమాటలను ప్రయోగించింది. కోటును హేంగరుకు తగిలించి,

"ఏం, చెయ్యమంటావ్ కాంతం? మాయాఫీసరును గురించి నీకు తెలియందేమీలేదు: చండశాసనుడు, యిప్పటికి - రిలీవు చేశాడు." అన్నాను.

"అవునవును !" అంది మాఆవిడ నెమ్మదిగా.

నేనన్న ఆమాట మామామకు వినబడింది కాబోలు అందుకాయన - "నీకు రావడానికిష్టముంటే ఆయాఫీసరు వెళ్ళొద్దన్నాడా యేమిటీ ?-" అన్నారు.

"పిచ్చిమనిషి - అలాగతన్ని వాగనీయండి. అతనన్నమాటలను మీరు భావించకండి, మీరింత కాలం వరకు రాకపోయేందుకు నాకు కారణంచెల్సు..." నంది.

"జ్వరం తగ్గిందా ?" అని ప్రశ్నించా నామెతలను నిమురుతూ.

"నాలుగు రోజులనుంచి జ్వరం రావటం విరమించుకుంది ! నిజంగా — మీమీద నాకున్న బెంగచేత కొంతాను, స్వాభావికంగా వొచ్చింది కొంతాను !" అంది.

"ఆఁ ? అలాగా ? పాపం !" అన్నానెంటెగా. ఇంతలో మాచిట్టిమరదలు, ఆగదిలోకివచ్చి,

"బావా, స్నానంచేయమంటూంది అమ్మ; వంటైందిట ? - " అనిచెప్పి - వీధిలోకి తుర్రుమంది.

"స్నానంచేయండి. భోజనం చేసినతరువాత, కబుర్లు చెప్పుకుందాం !" అంది. నన్ను పెట్టెతాళాలను అడిగిపుచ్చుకుని, పెట్టెనుఁదెఱిచి, అందులోనుండి, సబ్బు - టర్కీటవల్ను బయటకుదీసి, మూసివేయాలా ? తనకేమయినా బహుమతిఁ దెచ్చానేమోయనుకుని - పెట్టెనంతా గాలించి, నిరాశతో పెట్టె మూసివేసింది.

స్నానములగదిలో - స్నానంజేస్తున్నాను... నాకెదురుగాగూర్చొని యేవో అనవసరపు గొడవలన్నీ యడుగుతూంది.

"కాంతా - నువ్వు నాదగ్గరగూర్చుంటే, నాకదేదో సిగ్గువేస్తూంది స్నానం చేసేందుకు; నాయందు దయయుంచి బయటకువెళ్లు !" అన్నాను.

"అబ్బా - యెంతసిగ్గండి ? " అని, నవ్వుకుంటూ, బయటకు జారింది.

మా యింటిలో అందరి భోజనములూ అయిపోయినాయ్. మామావగారు, పిల్లలు యెనిమిదిగంటలు కాకముందే పడుకున్నారు. నేను, మా కాంతం, అత్తగారు, గదిలో ల్యాంపుదగ్గర కూర్చున్నాము. నేను మాత్రం, మా కాంతం తొడమీద తలనుపెట్టుకుని పడుక్కున్నాను...తమలపాకులను చీరి, మడిచి నోటి కందిస్తూంది.

అప్పుడే—తొమ్మిది గంటలుకొట్టి గంట కావస్తూంది. ప్రశాంతత పుంజీభవించిన విశాల నిశ్శబ్దములో క్రమముగా ప్రపంచం కన్నుమూస్తూంది. భూమ్మీద - నీడలేని చంద్రకాంతి - దట్టంగా ప్రయాణంజేస్తూంది.

"ఏమండీ, మనపొరుగింటి (బొబ్బిలిలో !) జగదాంబ క్షేమంగావుందా ?_" అని, ప్రశ్నించింది.

"మనుపెంత క్షేమంగావుందో, యిప్పుడంతకన్నా రెండురెట్లు క్షేమంగావుంది !" అన్నాను వ్యంగంగా. భైరవశాస్త్రిఅంటే - పళ్లు పటపట కొరుకుతుంది, మండిపడిపోతుంది పరోక్షంగా మా కాంతం.

"మూర్ఖుడు...అంది; కళ్లల్లోకి రక్తం వుబికింది...మీరు వస్తున్నప్పుడు నాగురించేమయినా చెప్పిందా ?" అని ప్రశ్నించింది.

"నిన్ను మరీ మరీ అడిగానని చెప్పమంది. పైగా—త్వరగా వచ్చేయమంది.. "

"చూశారా ! నేనంటే - జగదాంబ కెంతో అభిమానం !." అంది తన వుత్సాహాన్ని ప్రకటిస్తూ.

"అంతకుముందు పదిహేనురోజులక్రిందట ఇంకా పిన్నిగారెంచాత రాలేదండి? యెప్పుడు దీసుగు వస్తారు? అని ఉట్టిపడుతూన్న అభిమానంతో ప్రశ్నించింది !" అన్నాను.

"మొదట నేను చెప్పలా - నేనంటే దానికెంతో అభిమానమని !" అంది... నేను మౌనంవహించాను.

"యింకా నాగురించి, మరేమీ అడగలేదండి ?" తిరిగి ప్రశ్నించింది; నేనింకా యేమయినా చెప్పడం మరిచాననుకుని.

"అబ్బా — యేమిటా నిలదీసియడగటం ? జగదాంబ నీ విషయంలో చెప్పినదేమిటో చెప్పాను; కొంతచెప్పి, కొంతచెప్పక - బ్లాకుమార్కెట్టు వ్యాపారం జేస్తాననుకున్నావాయేమిటి ?" అన్నాను, మధ్య మధ్యను దీర్ఘాలుదీస్తూ !

"అబ్బా - యేం చిరాకండీ !- అంది, యెలాగైతేనేం మాకుమల్లే దీర్ఘాలు తియ్యటం నేర్చుకున్నారు !" అంది నా రెండు బుగ్గలను నొక్కుతూ.

"అయ్యో, నీతో రెండు సంవత్సరాలుగా కాపురంజేస్తున్నాడు, ఆమాత్రం అబ్బదా ?" అంది మా అత్త నవ్వుతూ.

"మనకుమల్లే వారు మాట్లాడుతారుగాని, వారిమల్లే మాట్లాడదామంటే - చచ్చినా, గింజుకున్నా యిప్పటివరకు మాట్లాడలేకుండా వున్నానమ్మా !"

"విశాఖజిల్లావాళ్లు చాల జోరుగా, విచిత్రంగా మాట్లాడుతారు. వాళ్ళ మాండలిక భాష వినేందుకు నాకు చాలా కుతూహలంగా వుంటుంది !"

"నిత్యము - జగదాంబను, భైరవశాస్త్రి చావగొట్టి చెవులుమూస్తున్నాడా ?" అంది. నేను మౌనం వహించాను. నామౌనాన్ని అంగీకారంగా భావించింది కాబోలు.

"మూర్ఖుడు - యెంత చదువుకుంటే – యేంప్రయోజనం ? యెదుటి వ్యక్తిదగ్గర యెలాగ ప్రవర్తించాలో తెలియనప్పుడు ? మనిషంత మనిషినిపట్టుకుని యెద్దును బాదినట్లు బాదుతూవుంటాడు; వాడి శాడు తెగ ! వాడిముఖం మీదెప్పుడూ చారెడునిప్పులు పొయ్యాలనుంటుంది నాకు !"

(సశేషము)

కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతా మనోనాయకా

ఏలా? నీయురమందుగల్గె ఘనవేణీముద్ర నెమ్మోముపై
నీలాక్షీరసముద్ర యెట్టులనువయ్యెన్ బల్కుమో ధూర్తుడా
చాలున్ వే చనుమన్న రాధకు మహాచాతుర్యతన్ దెల్పవే
కౌలుట్లాధిప చెన్న కేశవరమాకాంతామనోనాయకా.

వేలున్ లక్షలు లెఖ్ఖలేక బలుకన్ వేమారు లీజిహ్వ తా
నేలాబల్కదొ యక్షరద్వయము నీయింపైన నామం బదే
మూలంబై యలరారు మోక్షలతకున్ ముంగొంగు బంగారమే
కౌలుట్లాధిప చెన్న కేశవరమాకాంతామనోనాయకా.

నాళీకాసనతన్ సృజింతువవనిన్ నారాయణాఖ్యన్ సదా
పాలింతంగను దాశివాఖ్య సమయింపన్నేర్తు హింక్కుండవై
లీలామాత్రముగావె నీకివి భవక్లేశంబు నిన్నంటునే
కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

నాళీకాసను మోసగించి ఖలుడౌ నక్తంచరుండేచి వే
దాళిన్ ద్రుముచ్చిలి సంద్రమందడగ దేవా! చేపవై సోమకున్
లీలన్ ద్రుంచి యొసంగవే నిగమముల్లే ఖర్షభుల్ మెచ్చగన్
కౌలుట్లాధిప చెన్న కేశవరమాకాంతామనోనాయకా.

ఆలోకింపగ దేవదానవులు క్షీరాబ్ధిన్ వడిం ద్రచ్చుచో
నోలిం మంధరమందులో మునుగ నీవున్నిల్చి కూర్మంబవై
లీలా జాలముగాగ వెన్నపయినన్ నిల్పంగలేదే హరీ
కౌలుట్లాధిప చెన్న కేశవరమాకాంతామనోనాయకా.

రోలంబాలక భూపురంధ్రి తొలియర్ణోరాశిలో మున్గ నా
భీలాకారత ఘోణివై జలధిలో వేజొచ్చి భూదేవి దం
ష్ట్రాశిఖాగ్రమునందున న్నిలుపవే సర్వేశ! విశ్వంభరా
కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

బాలున్ గేవల భక్తుఁగాచుటకు స్తంభంబందునన్ బుట్టి దు
శ్శీలున్ దైత్యుని ముష్టిఁగోళ్ళఁ దదుదరసీమన్ జించి చెండాడి జి
హ్వాలీఢంబుగఁబట్టి రుధిరవజ్ఝాఝా, నృసింహాకృతిన్
కాలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

శ్రీలక్ష్మీ వరబ్రహ్మచారివయి యాచింపంగ లేదే బలిన్
వేలాలించి పదత్రయంబు, గగనోర్వీభాగముల్ రెండు పా
దాలన్ గొల్చి తృతీయపాదమున నాదైతేయునిన్ ద్రొక్కవే
కాలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

జ్వాలాభీలకుఠారధార మెఱుఁగుల్ సారించుచున్ రాజ హం
సాళిన్ గూల్చితి విర్వదొక్కపరి, లక్ష్యంబెత్తి క్రౌంచాద్రిఁ బె
న్గోలన్ జీల్చితి, కార్తవీర్యకరముల్ గోరాడితో భార్గవా
కాలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా

ఆలిన్ బ్రుచ్చిలు క్రూరదైత్యవరు వ్రయ్యాల్ సేయఁగాఁ బోవుచో
వాలిన్ గూలఁగఁజేసి వానరులతో వారాన్నిధిన్ గట్టి తో
డ్తో లంకాధిపుఁద్రుంచి జానకి సమేతుండౌచు వేంచేయవే
కాలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

కాళిందీ సలిలప్రవాహ భరవేగంబున్ మరల్పంగ లే
దే లోలోసుతుబ్రోవ హస్తిపురినుద్రేకంబునన్ సీహాలో
త్తాలాగ్రంబున నెత్త లేదె యదునాథా రామకృష్ణాహ్వయా
కాలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

ఓ లీలామయ పాపఁడంచు మదిలోనూహించు సీతల్లి గో
పాలుండంచును గోపబాలురు, పరబ్రహ్మంబవంచున్ దప
శ్శాలుల్వల్కుదు, రేదినిక్కమని ? నే సర్వేశ బూజింతునో
కాలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

గంటి కృష్ణవేణమ్మ.

(సశేషము)

నేటి విద్యా విధానము - స్త్రీలు

స్త్రీ, పురుషునకు ఒక యావజ్జీవ దాసిగ అనీ, ఆమె కేవలం పురుషులకు సేవచేసేందుకే పుట్టిందనీ విశ్వసించే పూర్వాచార పరాయణులు నేడుకూడ నున్నారనడంలో ఆశ్చర్యంలేదు. ఈ విధంగా, స్త్రీలగురించి, అపోహపడేవారినిగురించి, సూక్ష్మంలో చెప్పాలంటే, - కాలగమనంలో కలిగేమార్పులను చూస్తూ, కళ్లుమూసుకొంటున్న అంధులు, విద్యలేక, అనాగరికంగా, పూర్వాచారాలను నమ్మి, కాల ప్రవాహంతోపాటు ముందుకుపోక, ప్రవాహంలో ఇసుకమేటలలా అంతరాయాలు కల్గించే పయోముఖ విషకుంభాలు అనాలి.

"అసలు స్త్రీకి విద్య ఎందుకు? ఇంటిలోపడి, పిల్లల్నికంటూ, తనపతిని సేవించే పతివ్రతకు విద్య ఎందుకు"?—అని వాదించే సనాతనులు లేకపోనూలేదు. "చాకలిపద్దు వరకూ చదువుంటే చాలు"— అని, వాదించే వచ్చీరాని నవీన విజ్ఞానవంతులూ లేకపోలేదు. ఇంతకీ, స్త్రీ స్వాతంత్ర్యము కావాలి! స్త్రీల సమస్యలు పరిష్కరించ బడాలి!!

స్త్రీలలో, సాహసించి చదువుకున్నవాళ్లు చాలా తక్కువ. ఎన్నో అవాంతరాలదరి గడిస్తేకాని, నేటి స్త్రీ (ముఖ్యముగా ఆంధ్ర స్త్రీ) స్కూలుఫైనలు దరిచేరలేక పోతూవుంది. తరువాత విశ్వవిద్యాలయ చదువులు మరీక్లిష్టము. చదువు విషయంలో, పైదేశాలతో మనదేశం సరిపోల్చి చూస్తే, మనదేశము, (ముఖ్యంగా స్త్రీల విద్య విషయంలో) ఎంతో వెనుకబడియుంది. ఒక్క స్త్రీ విద్యావిధానంలోనేకాదు; అన్ని విషయాల్లోను - అయినా విద్యావిధానం ఎలాంటిదో పరిశీలిద్దాం.

మన దేశంలో వస్తూవున్న సాంప్రదాయం, విద్యవిషయం ప్రజలలో పాతుకుపోయిన మూఢ విశ్వాసం, ఏమిటీ అంటే, - "చదువులు కేవలం వుద్యోగాలకేనని". ఇందులో, 'ఎంతవరకు సత్యము వున్నదీ?' అంటే, ప్రజలు అలా అభిప్రాయ పడడానికి నేటి విద్యావిధానం కారణము. నేటి విద్యా ప్రణాళికకు స్వాతంత్ర్యమునకు వెనుకటి విద్యాప్రణాళికకు భేదంలేదు. ప్రతీ చదువుకున్నవారు ఉద్యోగాన్వేషణకు బయలుదేరడంవలన నేడు నిరుద్యోగ సమస్య ఒక క్లిష్టపరిస్థితిగా ఏర్పడింది. జనసంఖ్య పెరిగిన కొలదీ, - దేశకాల పరిస్థితులు మారినకొలదీ ముమ్ముందు విద్యావంతులు అధికంగా నుంటారనడంలో అతిశయోక్తిలేదు.

నైసర్గిక స్థితిననుసరించి, మనదేశంలో, ఎక్కువ భూభాగం వ్యవసాయం చేసేందుకు తగియున్నది. తక్కినదేశాలలో, భూములులేక, గనులలో, కార్ఖానలో పనిచేసే కార్మికులు ఎక్కువ. అక్కడ ఎంత మంది విద్యావంతులైనా చెలామణి అవుతారు; విద్యావంతులు కాకపోతే వారి జీవితం నడవదనే చెప్పాలి. మనదేశం ఈ విషయంలో ఎంతో భేదం కల్గివుంది. మన దేశంలో, ఎంతోమంది నిరక్షరాస్యులున్నా, వారు జీవించడానికి కారణం వ్యవసాయం. నిరుద్యోగులు ఎక్కువ అవడానికి కారణం, కేవలం వారు

ఉద్యోగాన్వేషణతప్ప, చదువుకున్న వాడెవ్వడూ కులవృత్తివంక చూడడు - వాటిలో మార్పులు తీసుకొనిరాడు. మనదేశంలో చదువుకొన్న ప్రతివాడికీ ఉద్యోగం దొరికేందుకు తగిన, Industrious manufactories లేవు. కారణం నైసర్గికంగా బంగారంలాంటి పంటలు పండే భూములకు మనదేశం పట్టుకొమ్మ. నేడు తిండికి, గుడ్డకు, భరతదేశం అల్లాడుతుందంటే, అది దాని దౌర్భాగ్యమే!

మన విద్యావిధానంకూడ, విజ్ఞానంకోసం కాకుండా, ఉద్యోగాలకి తగినట్లేయుంది. పురుషుల విషయం అటుంచి, స్త్రీల విషయం మాట్లాడుదాం. స్త్రీలలో చదువుకొంటున్న వారంతా ఉద్యోగాలు చేసేందుకే చదువుకొంటున్నారా? పెద్ద చదువులు చదువుతున్న స్త్రీలు అంతా ఉద్యోగం చెయ్యాలనే చదువుతున్నారా? ఆ అభిలాష యున్నవాళ్లు చాల తక్కువ. తక్కినవాళ్ల విషయం ఆలోచిద్దాం. విద్యానంతరం సామాన్యంగా సంసారంలో ప్రవేశిస్తారు. సంసారంలో ప్రవేశించిన స్త్రీలకు నేటి విద్యావిధానం ఎంతవర కుపకరిస్తుంది? తను చదివిన రసాయన శాస్త్రం (Chemistry) గాని, జంతు శాస్త్రం (Zoology) గాని, వృక్షశాస్త్రం (Botany) గాని, భౌతిక శాస్త్రం (Physics) గాని, గణిత శాస్త్రం (Mathematics) గాని - ఏవి ఎంతవరకు తనకు పనికివస్తున్నాయి? సంసారంలో ఎంతవరకు వుపయోగపడుతున్నాయి? సంసారంచేస్తున్న చదువుకున్న స్త్రీలకు చదువులేని స్త్రీలకు ఎంతో భేదంవుంది. విద్యాఅహంకారము, పాశ్చాత్య నాగరకతాలంకరణ వ్యామోహం, సభలు - సమావేశాలు, విడాకులు - తదితరాల వరకూ వెళ్తోంది, వాళ్లవిజ్ఞానం. భర్తనెదిరించడం, తరువాత ఎడబాట్లు - తదితరాలు. చలం ఇవన్నీ ఆలోచించే కాబోలు, అన్నారు, "ప్రస్తుతం బళ్లల్లో కాలేజీలలో పెద్ద చదువులు చదువుకొనే స్త్రీలు ఉత్త దౌర్భాగ్యులు" అనీ ఇంకా, "స్త్రీత్వం వాళ్లలో చాలా వికృతరూపాన్ని పొందుతుంది" అన్నారుకూడ.

ఉద్యోగాలగురించి ఖచ్చితంగా జీవితంలో నిశ్చయించేసుకొన్న స్త్రీలు, ఈ కాలేజీచదువులు చదివినా అర్థముంది. తమకు భావిలో లాభించని చదువులు చదివి తమ కాలాన్నీ, ధనాన్నీ వృధా చేసుకొంటున్నారనడంలో పొరపాటులేదు.

స్త్రీలకు వేరే విద్యాలయాలు వుండాలి. అందులో గృహనిర్వహణగురించి, హైందవ స్త్రీ కర్తవ్యమును గురించి, రాజకీయ, దేశకాలపరిస్థితులగురించి తెలుసుకోవడము స్త్రీలకు సామాన్యవిజ్ఞానము (General knowledge) కొరకే కాని పురుషులకే ఉద్యోగాలు లేక దేశదిమ్మరులయి తిరుగుతూన్న ఈ రోజుల్లో, స్త్రీలుకూడ ఉద్యోగనిమిత్తమైన చదువు చదవడం కేవలం పురుషులమీద కత్తికట్టినట్లే! విద్యా విధానం మనదేశానుగుణ్యంగా విభజించబడాలి 'పురుషులకు' - 'స్త్రీలకు' అని. స్త్రీల విద్యను మన దేశపరిస్థితి ననుసరించి పురుషుడు చదవనవసరములేదు. ఎక్కువమంది స్త్రీలు వాళ్ల జీవితములో ఉద్యోగ విషయమై నిశ్చయం చేసుకోనప్పుడు, పురుష విద్యావిధానము ననుసరింప బనిలేదు. అట్లాంటి పక్షంలో Co-education ఎందుకు? ఇద్దరి విద్యావిధానము ఒక్కటై యున్నందువల్ల ఈ రోజుల్లో Co-education is necessary అని బల్లగుద్ది వాదిస్తున్నారు.

'Female education is the cause for the Civilization' అనేదాన్ని అనుసరించి స్త్రీ విద్యకు నేటి 20వ, శతాబ్దపు పరిస్థితులు అడ్డవు. అయినా విద్యా విధానంలో మార్పురావాలి! విద్యా విధానం వ్యక్తిగత జీవిత అభిప్రాయాల ననుసరించి వుండాలి. లేకపోతే చదువుకున్నవాడి చదువూ ఒక్క-

ఉద్యోగానికి తప్ప మరియేఇతర వృత్తికీ పనికిరాదు. ముఖ్యంగా స్త్రీలలో విద్యావిధానము మారి వారలకు ప్రత్యేకమైన కాలేజీలు ప్రత్యేకమైన నూతన ప్రణాళికలతో అమలుజరపాలి.

ఉద్యోగాలు చెయ్యాలనీ జీవితములో నిశ్చయించేసుకొన్న స్త్రీలు, ఉద్యోగానికి మాత్రం పనికి వచ్చే నేటి విద్యావిధానాన్ని అనుసరించి పురుషులతో కలసిగాని కలవకగాని, చదివి స్త్రీలు ఉద్యోగాలు చేయవచ్చు. స్త్రీగురించి ప్రత్యేకంగా స్థాపించిన విద్యా విధానపు డిగ్రీలు ప్రస్తుతపు డిగ్రీలకు సమానంగా నుండాలి. అయితే, ప్రస్తుతపు చదువులకు ఉద్యోగవిషయంలో ఎంత ప్రాధాన్యతవుందో అలాగే ఉద్యోగం చెయ్యని స్త్రీలకని ప్రత్యేకింపబడిన నూతన ప్రణాళికల విద్యావిధానంకూడ, వాళ్లను [illegible] జీవితంలో అంత ప్రాధాన్యత వహించాలి.

దేశ కాల పరిస్థితులననుసరించి, మనదేశంలో విద్యావిధానం మారాలి. ముఖ్యంగా స్త్రీలవిషయంలో మారాలి! విద్యావిధానంలో రెండు విధములైన మార్పులు రావాలి. స్త్రీ విద్యావిధానం, నేటి దానివలెకాక, ప్రతిస్త్రీకి తన హైందవధర్మము నెరవేర్చుటకు సహకారిగా నుండాలి. ప్రస్తుతం కాలేజీ డిగ్రీల విలువకి, ఏమాత్రం ఉద్యోగాలు చెయ్యని స్త్రీల విద్యా విధానంలో డిగ్రీలు తీసిపోకూడదు.

కేవలం ఉద్యోగానికే కాకుండా తదితర సాంఘిక జీవిత సమస్యలను సంబంధించినదై యుండాలి ముఖ్యంగా స్త్రీల విషయంలో నేటి విద్యావిధానం వారి జీవితాలకు పనికివచ్చే విద్యాలయాలు స్థాపించబడాలి. జీవితంలో ఉద్యోగాలు నిశ్చయం చేసుకొన్న స్త్రీలు Co-education మూలంగా కాని, తదితర విధంగా కాని, నేటి విద్యావిధానాన్ని అనుసరించే అవకాశం కల్పించాలి.

మతస్థుడేకాని, దేశస్థుడేకాని, ఆ మతానికి-లేదా-, ఆ యా దేశానికే సంబంధించిన సాంఘిక, నైతిక రాజకీయ, మత తదితర కట్టుబాట్లకు లోబడినప్పుడే. వాడు- స్వచ్ఛమైన,—'ఆ మతస్థుడు', 'ఆ దేశస్థుడు' అని, పిలువబడతాడు. మతములో కాని, దేశములో కాని, విప్లవములు ప్రతిసామాన్యులవలనకాని రాజాలవు, అందువల్ల మన హైందవస్త్రీలు, తమ హైందవాచారాన్ని పాటించిననాడే మనము నిజమైన హైందవ వనితలమౌతాము. దేశపరిస్థితిని చూడకుండా,- పాశ్చాత్యవ్యామోహంలో పడి వాళ్ల విద్యా విధానాన్ని, మనదేశానికి పనికిరాకుండా వున్నదానిని, గుడ్డిగా అనుసరించి, హైందవాచారాన్ని క్రమంగా కోల్పోయి, మన నారీలోకము తన హైందవ స్త్రీత్వాన్ని పోగొట్టుకుంటున్నదని అనడం నిర్వివాదాంశము. మన హైందవ నారీ ధర్మాన్ని, నేటి స్త్రీలు చక్కగా నిర్వహించాలి అంటే, వాళ్లకు చిన్నప్పటినుండీ అభిప్రాయాలను ఆశయాలను నెలకొల్పే విద్యావిధానంలో మార్పురావాలి! అలా రానంతవరకు నేటి హైందవస్త్రీ తన హైందవ ధర్మాన్ని పాటించలేదు.

తన హైందవ ధర్మాన్ని సక్రమంగా నడిపిననాడు, - ఆ స్త్రీ, తన హైందవ స్త్రీత్వాన్ని నిలుప కలదని ఆశిస్తున్నాను!

ఎస్. రుక్మిణీకుమారి

దశావతారముల లాలిపాట

—(౦)—

శ్రీ పరమపురుష లాలీ! గోవింద చిన్మయానంద లాలీ!
మాపాలిదేవ లాలీ! మమ్మేలు గోపాలకృష్ణ లాలీ ॥ ప ॥

మించు వారసిలోజొచ్చి రక్కసునిద్రుంచి వేదములుదెచ్చీ!
కాంచనోదరునకిచ్చీ! అలసి నిద్రించితివి మత్స్యమూర్తీ ॥ ప ॥

అందముగ జలధియందూ! బడమునుగు మందరాచలముక్రిందూ!
కందువత నిలిచియుందూ! అనియిందు కమఠరూపమునముందూ ॥ ప ॥

దీనసంరక్షణనిలచీ! హేమాక్షనామ రాక్షసునిద్రుంచీ!
భూమికొనపంటదాల్చీ! బడలితివి భూదరామనబోల్చీ ॥ ప ॥

బెరసి రక్కసునిద్రుంచీ! ప్రహ్లాదు నరసి పరిపాలింపనూ!
నరసింహ రూపముననూ! మెరసితివి నరులెల్ల కీర్తింపనూ ॥ ప ॥

పగ మానసమునబెనగా! రాజులను తెగద్రుంచి కీర్తింపగా!
జగతిలోనే గడచితివిగా! మాతండ్రీ రఘురామమూర్తివనగా ॥ ప ॥

చెలగుచును బ్రహ్మచారివటెమారీ! బలిచక్రవర్తిజేరీ!
ఇల పదత్రయముగోరీ! గైకొంటి వెన్నముద్దల మురహారీ ॥ ప ॥

వర జనకచక్రవర్తీ! వింతగల హరుని విలుద్రుంచికీర్తీ
ద్వరసి తేజఃప్రపూర్తీ! వెలసీతతో వెలయు రామమూర్తీ ॥ ప ॥

రేపల్లెవాడలోనా! మాపాలి గోపాలమూర్తులైనా!
అపరాత్పరులు గానా! నిలిచితిమి నీపాదసేవలోనా ॥ ప ॥

ఆరక్కసులకాంతలా! మానములు సొరిగైకొనిచెంతలా!
జేరితిమి యీ కాంతలా! బౌద్ధావతార నీకిదివింతరా.॥ ప ॥

ములకనవ్వుల గులకగా! కలికివై ములుకలను మెలయింపగా!
యిలజనులరక్షింపగా! మెరసితివి యీ లీల కీర్తింపగా ॥ ప ॥

భాసురానందోత్సవా! మలగపల్లి పట్టణకేశవా!
వాసవార్చితవైభవా! కమలకవి దాసపోషక మాధవా! ॥ ప ॥

యం. పి. కమలమ్మ.

లోకవార్తలు

భారతదేశానికి యిరవైలక్షల టన్నుల ఆహార ధాన్యాలను అప్పుగా పంపించాలనే బిల్లును అమెరికా సెనేట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీనికిబదులుగా ఇండియా మాంగనీసు మొదలగు ఖనిజాలను పంపవలసి యుంటుంది.

♦ ♦ ♦

ఆచార్యకృపలాని, శ్రీమతి సుచేతా కృపలాని గార్లు కాంగ్రెస్‌నుండి రాజీనామానిచ్చారు.

♦ ♦ ♦

రష్యానుండి 50 వేల టన్నుల గోధుమలు తీసికొని రష్యను నౌకలు ఇండియాకు బయలుదేరినవట.

♦ ♦ ♦

తూర్పు బెంగాలునుండి వచ్చిన 100 మంది హరిజనస్త్రీల, శిశువుల సంరక్షణార్థం కేంద్రప్రభుత్వం అస్సాంలో సేవాసదనము ఏర్పాటు చేస్తోందట.

♦ ♦ ♦

కమ్యూనిస్టు పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం తప్ప తక్కిన ప్రతి పక్షపార్టీలను ఏకంచేసి ఒకదోవన నడిపించడానికి సోషలిస్టుపార్టీ కృషి చేస్తున్నదట. ఇందుకుగాను కృపలానీ, ప్రకాశం, ఘోష్ మొదలగు వారితో సంప్రతింపులు జరుగుచున్నవట.

♦ ♦ ♦

రాజమహేంద్రవరములో గౌతమీ జీవకారుణ్య సంఘముయొక్క వార్షికోత్సవము మేనెల 13 వ తేదీన శ్రీ టంగుటూరి ప్రకాశంగారి అధ్యక్షతన వైభవముగా జరిగింది. శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తిగారు సభను ప్రారంభించారు. శ్రీప్రకాశంగారు యీసంఘమువారు చేయుచున్న అమోఘమైన కృషిని ప్రశంశించిరి.

♦ ♦ ♦

దానధర్మములకు, పరోపకార పారాయణతకు ప్రసిద్ధికెక్కిన గోదావరిజిల్లా వాస్తవ్యురాలు యండమూరి మాణిక్యమ్మగారు స్వర్గస్థులైరి.

♦ ♦ ♦

చిత్తూరు, సేలంజిల్లాలలో 15¾ మైళ్లపొడుగున బంగారుగనులు కనిపెట్టబడినవి.

♦ ♦ ♦

నేపాలు దేశపు ముఖ్యపట్టణమునకు తూర్పున 60 మైళ్లదూరమున ఓఖల్దుంగా అనేపర్వతమువద్ద నిప్పంటుకొని మండేతైలము కనుపించింది. దానిని నేపాలుప్రభుత్వ అభివృద్ధిశాఖవారు పరిశీలిస్తున్నారు. ఈ తైలమునుతీసి, శుద్ధిచేసి అమ్ముటకు ఏర్పాట్లు జరుగుచున్నవి.

♦ ♦ ♦

ఆలిండియా విమెన్సు కాన్ఫరెన్సు (ఆగ్రారాష్ట్రశాఖ) వారు వరకట్నాలకు వ్యతిరేకముగా నొకఉద్యమము ప్రారంభించ నిశ్చయించారు. అందుకుగాను వివిధ ప్రాంత్యములలోని పరిస్థితులను నివేదికలను పంపవలసినదిగా రాష్ట్రమొత్తముమీద నున్న అనుబంధ సంఘాలకు విజ్ఞాపనచేసిరి.

♦ ♦ ♦

చనిపోయిన నాన్ గెజెటెడ్ ఆఫీసర్ల కుటుంబాలకు భరణమివ్వడానికి మద్రాసుప్రభుత్వము నిశ్చయించిందట.

♦ ♦ ♦

కమ్యూనిస్టు చైనా, ఉత్తరకొరియాలకు కీలక యుద్ధసామగ్రులను ఎగుమతి చేయరాదని నిషేధిస్తూ ఐక్యరాజ్యసమితి అంతఃలకమిటీ తీర్మానించింది.

♦ ♦ ♦

నేటి కాంగ్రెస్ నడత, నిర్వహణ కాంగ్రెసు సిద్ధాంతముల నమలుపరచుటకు యోగ్యముగా లేనందున తాను కాంగ్రెసునుండి రాజీనామా నీయవలసి వచ్చినదని తన రాజీనామా లేఖలో ఆచార్య కృపలాని కాంగ్రెసు అధ్యక్షునికి తెలియజేసెను.

♦ ♦ ♦

ఆంధ్రప్రశస్తి ప్రచారోత్సవముల సందర్భమున విశాఖపట్నములో జరిగిన సభలో శ్రీమతి టంగుటూరి సూర్యకుమారిని సన్మానించిరి. అచ్చటజరిగిన పాటకచ్చేరిలో శ్రీమతి సూర్యకుమారి తన సహజగానమాధుర్యముతో ప్రముఖుల నానంద పరవశులను చేసెను.

♦ ♦ ♦

అనంతపురంజిల్లా వాస్తవ్యుడు వామనమూర్తి అహోబలరావు 57 ఏట స్వర్గస్థులైరి. వీరిఎత్తు 2 అ. 11 అం. బరువు 81 పౌనులు. వీరి పొట్టితనము ప్రపంచ అద్భుతములలో నొకటిగా పరిగణించబడినది. వీరు యావద్భారత దేశమునే కాక విదేశములలోకూడ పర్యటించి బంగారు పతకములను పొందిరి.

♦ ♦ ♦

కేంద్రప్రభుత్వ హోముశాఖామంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు దేశములో భిక్షాటనం నిషేధించడం సులభమేకాని దాన్ని పూర్తిగా రద్దుచేయడం అనేక పెద్దచిక్కులతో కూడినవిషయమని తెలియజేసిరి.

♦ ♦ ♦

భార్యనుకొట్టినందుకు ఒక ఇటాలియన్ కార్మికునకు రోమునగరంలో నొకన్యాయస్థానము ఒకనెల ఖైదుశిక్షవిధించింది. ఆశిక్షను వినగానే పట్టలేనిఉద్రేకంతో సమీపముననున్న నలుగురువ్యక్తులను నరికిపారేశాడట. అందులో అతని అత్తగారుకూడ ఒకతెట. వెంటనే అతనిని పోలీసులు నిర్బంధములోనుంచారు.

♦ ♦ ♦

ప్రివెంటివు డిటెన్షన్ చట్టముక్రింద నిర్బంధితులైనవారు వచ్చే ఎన్నికలలో వోటుచేయడానికి అధికారంఉండాలని పార్లమెంటు నిర్ణయించింది. డిటెన్యూలు ఓటింగులో ఏపద్ధతి నవలంబించాలో స్పష్టపరుస్తూ త్వరలో ఒకసవరణను న్యాయశాఖామంత్రి శ్రీ అంబేద్కరుగారు పార్లమెంటులో ప్రవేశపెట్టగలరు.

మద్రాసురాష్ట్రములో జనరలు ఎన్నికలు డిశంబరు 12 వ తేదీనుండి 31 వ తేదీలోగా జరుపుటకు మద్రాసు ప్రభుత్వమువారు కార్యక్రమము వేసియున్నారు.

♦ ♦ ♦

గుంటూరులో కొన్ని ప్రాంతములందు బావులు పూర్తిగా ఎండిపోయినవి. నీటికొరకు ప్రజలు యితర ప్రాంత్యాలకు వలస వెళ్లుతున్నారు. బిందెడు మంచి నీళ్లు 0-2-0 చొప్పున అమ్ముతున్నారట.

♦ ♦ ♦

రాజ్యాంగములోని 19 (2) సూత్రానికి భారత ప్రభుత్వము ప్రతిపాదించిన సవరణ అనవసరమయినదే కాక వాంఛనీయము కాదనియు, పత్రికా స్వాతంత్ర్యానికి స్వస్తి ఏమాత్రం సమర్థనీయము కాదని అఖిలభారత పత్రికా సంపాదకుల స్థాయి సంఘం మే 21 తేదిన ఒక తీర్మానంచేసింది.

♦ ♦ ♦

సబరిమలై దేవాలయ నిర్మాణ సందర్భమున బంగారునిధి లభించిందట. అది కొన్ని శతాబ్దముల నాటి పెట్టెలోనుంచబడి భూమిలో నున్నది. ఆనిధిలో 11000 పురాతనబంగారు నాణ్యములు, చిన్నబంగారు విగ్రహములు కలవు. ఆనిధి దేవాలయపు ఆస్తిగా పరిగణించబడి భద్రముగా నిలవయుంచుటకు ఏర్పాటు చేయబడినది.

♦ ♦ ♦

భారత దేశమునకింకను 4 లక్షల టన్నుల ధాన్యము సప్లయిచేయుటకు చైనా సమ్మతించినదనియు, దానిని గురించిన ఒడంబడికకూడ కుదిరినదని వార్త.

♦ ♦ ♦

కూచ్‌బీహారు యువరాజు 1949 సం॥లో ఒక అమెరికాదేశపు స్త్రీని ప్రేమించి ఆర్యసమాజపద్ధతి ప్రకారము వివాహమాడాడు. కాని ఆ వివాహం రాజకుటుంబీకుల సమ్మతి బడయక పోవుటచే సంస్థాన శాఖవారిచే ఆమెను అచటినుండి వెళ్ళగొట్టించారు. ఆమెపేరు సుశీలాదేవి ఆమె మరల శ్రమ ప్రయాసలతో బొంబాయికివచ్చి చూచేసరికి కూచ్‌బీహారు భవనము నిప్పంటుకొనిన సందర్భమున మంటలో తన భర్త కాలిపోయి యుండుటను చూస్తుంది. ఇది ఏదో ఉద్దేశముతో జరిగిన సంఘటనయని గ్రహించి విమానం దిగగానే రాజభవనానికివెళ్లి ఆ ఘోరానికి కారణకులు చెప్పి రాజకుటుంబములో యువరాజు భార్యగా తనకుగల హక్కులను గుర్తించవలసినదిగా కోరింది. కాని ఆమెకు, తమకు సంబంధములేనట్లు రాజకుటుంబీకులు స్పష్టము చేశారు. సుశీలాదేవి తన హక్కులకొరకు సత్యాగ్రహముచేయ సంకల్పించిందట.

♦ ♦ ♦

అవసర పరిస్థితులలో పనిచేయుటకుగాను అమెరికాలో 100 కి 20 మంది స్త్రీలు, బాలికలు, విమానాలు నడపడం నేర్చుకొంటున్నారు. శాంతి సమయాలలో వీరు ఆహారకొరత ఏర్పడిన ప్రదేశాలకు ఆహార పదార్థాలను సప్లయి చేయుటానికి, పడిపోయిన విమానాలను వెదకడానికి, విశాలమైన అటవీ ప్రాంత్యాలలో చెలరేగిన బడబాగ్నులను కనుక్కొనడానికి పనిచేస్తుంటారు.

—(o)—

సాయము



చదువు కొనిన వారు
చదువును నేరుప
చదువు రాని వారు
శ్రద్ధ నేర్చి
అక్షరాస్యత వెన
నభివృద్ధి గావించి
సాయ పడుడు దేశ
సౌఖ్యమునకు.

పోలాకి శ్రీనివాసరావు.

దేవతాసర్పము

కొచ్చిన్ స్టేటు నందలి త్రిచూరు గ్రామసమీపములో నొక పల్లెగ్రామముకలదు. ఆ గ్రామమునందు ఒక పురాతన దేవాలయముకలదు. ఆ దేవాలయమునకు పూర్వమునుండి వంశపారంపర్యంగా నొక అర్చకుడు కలడు. అతడు యిల్లువిడిచి దేవాలయమునందే పరుండెడివాడు. దేవాలయ ధర్మకర్తలు ఒకటి రెండుసార్లుచూచి పలువురు గ్రామస్థులు చెప్పుటవిని దేవాలయమునందు రాత్రిళ్లు నిద్రించకూడదని మందలించిరి. అయినను అర్చకుడు మాటవినక యెప్పటివలె సంచరించుచుండెను. ఒకనాడు యథావిధిగ ప్రాతఃకాలమున దేవాలయపు తలుపులు తెరచి ప్రవేశించు సమయమున ద్వారమున కొనతోకమీద నల్లనిత్రాచునిలిచి అర్చకుని అడ్డగించెను. ఆదేశమున ప్రత్యక్షముగ పాములు తిరుగాడును గాన దేవాలయ ప్రాంగణములోనున్న సర్పము దేవతాసర్పమనితలచి ప్రణమిల్లి చేసిన అపరాధమునకు అర్చకుడు పశ్చాత్తాప పడినందున సర్పము ఆసనమువిడిచి మరలిపోయెను. అర్చకుడు ఆనాటి దైవారాధన వగయిరాలు కడుభయముతో పూర్తి చేసుకొనెను.

చీకటిపడగానే మరల పరుండుటకు పయనమయ్యెను. ఆ మరునాడు ఉదయముకూడ యిటులనే ద్వారమునకు సర్పము అడ్డువచ్చి నిలిచి కాటువేయుటకు సిద్ధముగనుండెను. ఇంతలో ఊరిప్రజలు, భక్తులు, ధర్మకర్తలుకూడి యీ విషయమంతయు ఆలోచించి అర్చకుని పంపుదుమని ఆశ్చర్యముగ గుసగుసలు సాగించిన తదుపరి సర్పము దానిదోవనవెళ్ళెను. అర్చకుడు తనతప్పు తాను తెలుసుకొని వెళ్ళిపోయెను. దేవతాసర్పముల మహిమను కొనియాడసాగిరన్న వార్త నలుదిశల వ్యాపించెను.

ఆళ్వాయినది.

మలబారు ప్రాంతమున నిదియొక గొప్ప పుణ్యానది. ఈ నది పెక్కు వ్యాపారములకు అనువుగనున్నందున దీనికి Manimekala - Jewel belt (నాగాభరణ) అనికూడ ప్రసిద్ధ నామమిడిరి. మళయాళ ప్రాంతవాసులకు బంగారును అందించుటయు. దానికి బదులుగా మిరియాలు, జాజికాయలు మొదలగు విలువగల వస్తువుల విదేశీయులకు ఎగుమతి దిగుమతులు యీనదిగుండా జరుపుచుండుటచే దీనికి సువర్ణవాహిని అని చెప్పదగును. బంగారు, ముత్యములు, పగడములు, యీ నదిపయిన రాకపోకలు కలిగినందున నదీజలమునకుకూడ సుగుణ మబ్బినది. దీర్ఘకాలమునుంచి వేదనపడు రోగపీడితులు, సుకుమారులు, ఆరోగ్యాభివృద్ధినికోరు వారు సామాన్యముగా యీ నదీ జలమందు స్నానమాడు అలవాటుకలదు. నదీ పరిసరమున యెత్తైనచెట్లు, ఆ దిగువ భాగమున నదియుండుటవల్ల మూలికా సంబంధమయిన ద్రవ్యముల సారముకూడ యిందుకలియుటచే శరీరమునకు ఔషధ ప్రయోగఫలితముల నిచ్చుచున్నది. ఆనదిసమీపమున శ్రీమంతులగు నంబూద్రి బ్రాహ్మణుల దివ్యగృహములు కలవు. చూచుటకు అందముగను, నివసించుటకు యోగ్యముగనుండును. సదాచార సంపన్నులు, అతిథుల ప్రమోద సంభాషణలతో పరిచయము చేసుకొని, అనారోగ్యుల ఆదరించి ఆరోగ్యవంతులుగ నుండవలయునని కోరుకొనుచుందురు. పర్వత ప్రాంతముల నదీపరిసర స్థలమగుటచే సరుకులు యిచ్చిపుచ్చుకొను ప్రాచీనపద్ధతి యిచ్చట కాననగును.

గ్రీసుదేశ పండితులు, తమిళ, మళయాళ పండితులు తర్జన భర్జనలతో "యాలిముఖమని" యీనది ద్వారమునకు నామమిడిరి.

కో. వెం.

—o—



వివాహితులయిన దీర్ఘకాల కారాగారవాసులకు కుటుంబజీవితాన్ని సమకూర్చవలెనని ఉత్తర ప్రదేశ ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నారట. ఈ ఏర్పాటు కచ్చితంగా చరసాలల నిబంధనల ననుసరించియుంటుందట. దీనిని మొదట పరిశోధనగా ప్రారంభించి క్రమంగా రాష్ట్రి మొత్తమునకు అమలు పరుస్తారట.

♦ ♦ ♦

ఈమధ్య న్యూజిలాండుకు సమీపమునఉన్న చాతంద్వీపాలలో భార్యభర్తలకు నొకపిల్లపుట్టింది. ఆ పిల్లతల్లి ఆమెతండ్రికి స్వర్గస్థుడైన తాతగారి భార్య; అప్పిల్లకు ఆమెతల్లియేకాక ముత్తవ్వకూడాను.

♦ ♦ ♦

ఒక జర్మను 50 సం॥ముల వింతంతువు ఢిల్లీమేయరు పేరనొక జాబువ్రాయుచు "మీదేశాన్ని ప్రజలను శ్లాఘిస్తున్నాను. నేను వయస్సు ముదిరిన తమదేశీయుని వివాహమాడి నా ఒంటరి జీవితాన్నుండి విముక్తి పొందటానికని హిందూదేశమునకు రాదలచాను" అని వ్రాసింది.

♦ ♦ ♦

ఒక అమ్మాయి తన తల్లితో "నేను ఉపాధ్యాయురాలను కాగోరుచున్నాను" అన్నది.

తల్లి "మంచిదమ్మా; అందుకు యిప్పటినుండి చాలకష్టపడి చదువుకోవాలి" అన్నది.

"అబ్బే! అవసరంలేదు. వెంబడెంబడే ప్రశ్నలు వేయడం నేర్చుకొంటే చాలును" అన్నది అమ్మాయి.

♦ ♦ ♦

"ప్రపంచములో ఏ స్త్రీకూడ రహస్యములను దాచలేదనే నాయభిప్రాయం" అన్నాడొకాయన.

"ఆపని నాభార్యచేయగలదు. నాకుపెండ్లయి 12 సంవత్సరములయినది. ఆనాటినుండి తనకు ఎల్లప్పుడు డబ్బెందుకు కావలసియుంటుందో చెప్పియుండలేదు" అన్నాడు మరొకాయన.

♦ ♦ ♦

ద్వితీయప్రపంచ యుద్ధఫలితంగా జర్మనీలో స్త్రీలసంఖ్యకంటె పురుషుల సంఖ్య చాలతగ్గిపోయిందట. అంటే యిప్పుడు 1000 పురుషులకు 1349 మంది స్త్రీలున్నారు. దానిమూలంగా పెండ్లి

సమస్యలు గడ్డుగా పరిణమించాయి. వానిని పరిష్కరించడానికి ప్రభుత్వము త్వరలోనే ఒక సంఘాన్ని నియమించి పరిశీలించబోతున్నదట.

◆ ◆ ◆

నెల్లూరిలో స్టోన్‌హౌస్ పేటయందలి భజనమందిర ప్రాంతములోనున్న పాండురంగ విగ్రహమును మరొకచోటికి మార్చదలచి ముహూర్తము నిశ్చయించారు. కాని ఆసమయానికి విగ్రహమును మోసుకొనిరాబోయిన వ్యక్తికి పూనకంవచ్చి తానేదేవుడనిచెప్పి అక్కడనుండి కదల నిరాకరించాడుట. అచ్చటనున్నవారు కొందరు దానిని బూటకమన్నారు. ఒకవ్యక్తి మూర్ఖంగా విగ్రహమును కదిలించబోగా స్మారకముతప్పి పడిపోయాడు. అదేవిధంగా ముగ్గురు పడిపోయారుట. అప్పుడచటనున్న వైశ్యప్రముఖులు యికముందెప్పుడు విగ్రహమును కదిలించబోమని మ్రొక్కుకున్నదాక ఆ పడిపోయినవారికి స్మృతిరాలేదట.

◆ ◆ ◆

ఆరోగ్యమును, అందమును కాపాడుకొనుట నొకకళ. ఇందుకునేర్పు అవసరము. ప్రకృతివిధులను అలవరచుకొనవలయును. భంగములేనట్టి, ప్రశాంతయుతమగు నిద్ర కావలయునంటే పరుండబోవుటకు ముందు పొట్టను కాళీగ నుంచుకొనుట మంచిది. తీసుకొను, ఆహారము స్వల్పముగను, ద్రవముగ లేనిదిగనున్న ఆయురుర్వృద్ధికి మూలము. పరుండు శయ్యకూడ మిగుల మృదువుగ నుండరాదు. పెందలకడనే పక్క జేరి విశ్రాంతి విరామముల ననుభవించి వేకువన నిత్య విధులను నిర్వర్తించుకొనుటచే జీవితసుఖమనుభవించవచ్చును.

వీటన్నిటికంటె నిర్మలబుద్ధి, నిశ్చింత, ధర్మదీక్ష అవసరమని 110 సంవత్సరములు జీవించిన మేడమ్ జిఇర్మ్ శాబ్లిన్ దొరసానిగారు ప్రస్తావించిరి.

◆ ◆ ◆

"భార్య రూపతీశత్రుః" అనే సామెతను అపార్థం చేసికొని ఒక నురూపి తనకు లభించిన భార్య యొక్క సౌందర్యమునకు దిగ్భ్రమచెంది, ఆమె శీలవతిగా నుండదనే అనుమానముతో కావేరినది స్నానమునకని పిలుచుకొనివెళ్లి అచ్చట తన సోదరుని సహాయముతో ఆమెనుచంపి నదిలోనికి త్రోసివేసినాడట.


◆ ◆ ◆

కలకత్తా నగరంలో ఒక మారుమూలప్రదేశమున ఆరుగురు యువకులు ఒక ఎఱ్ఱటి గుడ్డమీద "మాచేత మీబూట్సులకు పాలిష్ చేయించుకొని జడవపూరు క్షయరోగులకు సహాయం చేయండి" అనే అక్షరాలతో వచ్చేపోయేవాళ్ళ బూట్సులకు పాలీష్ చేయడానికి తయారయ్యారు.

వారు డమ్ డమ్ వాస్తవ్యులు. జడవపూరు క్షయ వైద్యాలయానికి డబ్బు సేకరించడానికి యీ విధంగా బయలుదేరారు. వచ్చేపోయేవాళ్లు ఆ యువకులచేత బూట్సులకు పాలీష్ చేయించడం మనసొప్పక పోయినను, విరాళాలు మాత్రం ఉదారంగా యిస్తున్నారట.

◆ ◆ ◆

డాక్టరు పాల్ విలియమ్స్ చికాగోలోని సన్‌టైమ్సు పత్రికలో వ్రాసిన వ్యాసములో నిటారుగా కూర్చొనడంవలన 100 కి 60 మంది పెద్దవాళ్లకు నడుమునొప్పివ్యాధి సంభవిస్తున్నదని వివరించాడు. కాబట్టి కొద్దిగావంగి కూర్చొనుట ఆరోగ్యకరమని వారి అభిప్రాయము.



వేఙ్కటేశాష్టకము

శ్రీ కే. భక్తవత్సలం, యమ్. ఎ. బి. ఒ. యల్.

దేవేశు కారుణ్య దృష్టి మున్ని వెలుఁగు నీ కొండ రూపు దా నించు మిగుల;
పతిత పావను దయా పాథోధి వీచుల గురులఁ ద ద్గుగుల సద్ గురులఁ గొలుతు;
దేవ సేనా నాథు దేవు విష్వక్సేను సదమ లాధిక లస చ్ఛక్తు నెంతు;
రమణ బాహా మధ్య రత్న సింహాస నాసీనయై వెలిగె ? సిరిని దెలతు;

తనదు క్షమను వరదు ఘన దయా వాహిని బంధ మూడ్చు భూమి చంద మెంతు;
చటుల స్వీయ భోగ పటు తిరస్కారిణిచే నేత కనులఁ గప్పు నీళఁ గొల్తు.

నారాయణ ఖగ వాహన ధారాధర నీల వర్ణ దాక్షిణ్య నిధీ
ఘోరాసుర వర ఖండన ధీరాతుల శౌర్య వీర్య ధీ శ్రీ మహితా.

పరమ మాని హృదయ పద్మ మధ్య నివాస శ్రీనివాస వరద శ్రీ గిరీశ
భక్త శరణ శౌరి భగవ న్నిరామయా పాప పంక హరణ భవ్య సూయణా.


జయము జయంబు ఫుల్ల జలజాత విలోచన శ్రీ నగాధిపా
జయము జయంబు పాప ఘన జాల విమోచన భక్తవత్సలా
జయము జయంబు నక్రహృత సామజరాజ రుజాపహారకా
జయము జయంబు హస్త ధృత శంఖ రథాంగ పతంగ వాహనా.

మాధవ, కేశవా, సకల మాని హృదంబుజ హేళి, సర్వ భూ
మీ ధవ, రాఘవా, జగ దప్రమేయ మహా మహిమా సనాథ, వా
ణీ ధవ పార్వతీశ వరణీయ పదాబ్జయుగా, వృషాద్రి నా
థా, ధర నీకు మ్రొక్కని వృథా జననం బది యేల శ్రీహరీ.

శ్రీ నారాయణ, శేషశైల నిలయా, శ్రీకంఠ ముఖ్యార్చితా,
మానాతీత విభూతి సంతత యుతా, మూర్ధన్యసి తోరద్ధతా,
నానా పాప పరంప రాటని శిఖీ, నాగారి సంసేవితా,
నేనా నీదు దయాపగన్ మునుఁగ లేనే? విశ్వమే మున్గఁగన్.

దేవా దయాసార దివ్య కీర్తి యుత దీన సంగతిఖా దితిజ సంహార
భావాతి గాంగేయ భర హార నాకు పతితపావన శ్రీనివాస శైలేశ
సేవా సమాసన్న శ్రీ కాలకంఠ సిద్ధాము రార్చిత శ్రీ పాద పద్మ
కావవే దాసుని కలి దోష కలితు కలికాల దైవంబ కావవే కృపను.

శ్రీ కాంతా నిత్యవాసా శ్రిత దురిత హరా శేష గోత్రాధినాథా
రాకా చంద్రాననా నీరజ దళ నయనా రంజితాశేష లోకా
నాకేశా జాగజే కానత పద యుగళా నాగజిన్నాథ యానా
నా కీవే దిక్కుగావా? నరసఖ, గొనుమా నాదు మ్రొక్కుల్, మురారీ.



మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు పెరియూరు గ్రామమునందు రాజకీయ సభను ప్రారంభించుచు యిట్లు చెప్పిరి:

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోయినచో దేశములో అయోమయ పరిస్థితులేర్పడి చివరకు అంతర్యుద్ధముకూడ జరుగవచ్చును.

ఆచార్యకృపలానీగారు నాగపూరులో మే 18 వ తేదిన బహిరంగ సభలో నిట్లుపన్యసించిరి:

"నేటి ఆర్థిక సమస్యల పరిష్కారానికి గాంధీజీ విధానం ఒక్కటే శరణ్యం. దేశమంతటా కుటీర పరిశ్రమలు అభివృద్ధి కావించబడాలి. ప్రస్తుతము కాంగ్రెస్ సంస్థ, ప్రభుత్వాలు కూడా గాంధీజీ సిద్ధాంతాలనుండి దూరమవుతున్నవి. ఇదేమనకష్టాలకు కారణం."

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ బెంగుళూరులోని భారత సేవాదళమునకు చెందిన కేంద్ర అధ్యాపకులకు యిచ్చినసలహా యీ క్రిందివిధముగా నున్నది.


"ఒక ప్రత్యేకరంగములో పనిచేయువారు తాముచేయుచున్న పనియే అన్నిటికంటె ముఖ్యమైనదని తలచుట సహజము. కాని యితరులుకూడ అవసరమైన కార్యములలోనే నియోగింపబడియున్నారను విషయము జ్ఞాపకముంచుకొనవలెను. తాము ఏ ప్రజలకొరకు పాటుపడుచున్నారో వారి కష్టసుఖములను తమవిగాభావించి కార్యకర్తలకృషి సమైక్యతతో జరుపవలెను. సేవాపరాయణత్వము నలవరచుకొని శ్రద్ధాదీక్షలతో సంఘసేవచేయవలెను. అహంభావమును చంపుకొని తమమధ్య సహకారమును పెంపొందించుకొనవలెను."

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఒక సభలో యిట్లు ఉపన్యసించిరి:

మన కష్టాలకు చాలవరకు మననైతికపతనమే కారణము. మనదైనందిన కార్యకలాపాలలో, మన వర్తక వ్యాపారాలలో సాంఘిక రాజకీయ విషయాలలో నిజాయితీతనాన్ని అలవరచుకోవాలి.

ఆచార్యకృపలానీగారు పార్లమెంటులో మాట్లాడుచు యిట్లనిరి:

ప్రజలు తిండి, బట్ట, కొంప లేక చాల బాధపడుతున్నారు. ఈ యిబ్బందులను తీర్చకలిగినప్పుడే ప్రభుత్వం స్థిరత్వాన్ని పొందుతుందికాని రాజ్యాంగచట్ట సవరణవల్లకాదు... ...



ప్రపంచ మతములు : శ్రీ నిర్వికల్పానందస్వామి. ప్రతులు లభించుచోటు జాతీయ జ్ఞాన మందిరము, 5 A. మాబ్రేస్‌రోడ్డు, రాయపేట, మద్రాసు.

ప్రపంచములో ముఖ్యముగా పరిగణించబడు హిందూ, బౌద్ధ, క్రైస్తవ, ఇస్లాం, జైన, సిక్కు మొదలగు పన్నెండు మతములను గురించి సులభశైలిలో సామాన్య ప్రజానీకానికి సయితము అందుబాటులో నుండునట్లు వ్రాయబడిన పుస్తకము.

ఈ గ్రంథపఠనమువలన మతసామరస్యము పెంపొందగలదు. ప్రపంచమునందలి ప్రధానమతముల సారాంశమును తెలిసికొనుటకును, మతంయొక్క ఉద్దేశమును తెలిసికొనుట కెంతైన నుపకరించగలదు.

చాక్‌లెట్ : బి. యల్. దేశపాండే. ప్రకాశకులు: స్కిన్ పబ్లికేషన్సు, గవర్నరుపేట, విజయవాడ.

పిల్లల విజ్ఞానకథల సంపుటి. ఈ చిన్నపుస్తకము పేరుకుతగినట్లు అందలి కథలుకూడ ఆకర్షణవంతముగాను, విజ్ఞానవికాసములకు తోడ్పడునట్టివిగా నున్నవి. పుస్తకము సులభశైలితో ముచ్చటగానున్నది.

పరమార్థతత్త్వము : శ్రీ రామశరణ్ కుందుర్తి వెంకట నరసయ్యగారు. ప్రతులు లభించుచోటు, సాధనగ్రంథమండలి, తెనాలి. వెల అణాలు 12.

ఇది భక్తితత్త్వమును బోధించునట్టి గ్రంథము. ప్రపంచములోని వివిధమతములవారి దృక్పథము వేరువేరైనను వారు భజించునది ఒకటేతత్త్వమనియు, వీరు చివరకు సాధించగోరునది ఒక్కటే - మోక్షమనియు, మతముల పేరుతో పరస్పరద్వేషములను పెంచుకొనుటవలన భక్తిసాధనకు దూరమగుచున్నారని బోధించుచున్నది.

గ్రంథకర్త పరమభక్తుడు కాబట్టి యీ గ్రంథమున భక్తికి ప్రాధాన్యమొసంగబడెను. దేశమెల్లడ పర్యటించి అనుభవశాలుర బోధనలనంది, వానిసారాంశమునే యీ గ్రంథరూపమున వెలువడజేసెను. గ్రంథమునందు వివిధ ప్రకరణలలో పరమాత్మ నిరూపణము, అక్షరసాంఖ్యము, బ్రహ్మైత్మైక్యానుసంధానము మొదలగు విషయవివిరణ పండితులకు సయితము ఆశ్చర్యము కలుగజేయుచున్నది.

ఆంధ్ర మహిళ.

జన్మదిన సంచిక మా కార్యాలయము చేరినది. ఎప్పటియట్లు సర్వాంగ సుందరముగా వెలువడిన జన్మదిన సంచిక చాల ముచ్చటగానున్నది. ఇందు కథలు, గేయాలు, బాలనందం మొదలగు విజ్ఞాన సంపన్నమయిన వ్యాసము లనేకములున్నవి. శ్రీమతి రత్నాల కమలాబాయిగారి వర్ణచిత్రాలు సంచికకు ప్రత్యేకశోభను కలుగజేసినవి.

ఈ విధంగా ఆంధ్రమహిళ సభవారిచేతుల్లో దినదిన ప్రవర్ధమానమగుచుండుట సంతోషకరమైన విషయం.

సంపాదకీయములు

మాతా శిశు సంరక్షణాలయములు

మన రాష్ట్రములో పుట్టిన ప్రతి తొమ్మిదిమంది శిశువులకు ఒకశిశువు సంవత్సరము నిండకమునుపే చనిపోవుచున్నది. ప్రసవమువలన చనిపోయే తల్లుల సంఖ్యకూడ ప్రతి వెయ్యిమందికి ఆరుగురని నిర్ణయించబడింది. ఇందుకు కారణం తల్లి, బిడ్డల ఆరోగ్య పోషణాదుల విషయంలో తగినంత శ్రద్ధ చూపక పోవుటయే. తిండి కొరత, అనారోగ్యకరమైన స్థావరములు, గృహావసతి లేకుండుటకూడ యిందుకు కారణములే.

ఈ సందర్భమున ముఖ్యంగా మాతా శిశువుల ఆరోగ్యసంరక్షణార్థము ప్రతి పట్టణంలోను, గ్రామంలోను ప్రసూతి వైద్యశాలలను, మాతా శిశు సంరక్షణాలయములను స్థాపించి అందు మంత్రసానులను, ఆరోగ్య పర్యవేక్షకులను సమర్థులయిన వారిని నియమించుటకు స్థానిక సంస్థలు పూనుకోవాలి.

ప్రభుత్వము మాత్రము ప్రసూతి వైద్యాలయములను స్థాపించి, చాలినంతమంది మంత్రసానులు లేనిచోట ఎక్కువమందిని నియమించవలసినదిగా స్థానిక సంస్థలను ఆదేశించింది. 1949 సంవత్సరములో కొన్ని స్థానిక స్వపరిపాలనా ప్రాంత్యములలో సగానికి పైగా చాలినంత సమర్థమయిన ప్రసూతి వైద్య సహాయము కాన్పులకు లభించలేదు. ఇందుకు కారణం కొన్ని సందర్భాలలో మంత్రసానులు సమర్థులు కాకపోవుట, పరికరములు లేకపోవుట. మొత్తముమీద యీపరిస్థితులలో సైతము స్థానిక సంస్థలు తృప్తికరముగానే కృషిచేసినవనియు, మంత్రసానుల కృషి ప్రశంసా పాత్రమైనదనియు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్తు వివరించారు.

ప్రభుత్వమువారి ఉద్దేశముకూడ ప్రతి 5000 మందికి ఒకమంత్రసాని నియామకం జరుగవలెననియు, అందువలన మనరాష్ట్రం మొత్తముమీద 10000 మంది మంత్రసానులను నియమించవలసియుంటుందని అంచనావేయబడింది. కాని స్థానికసంస్థల ఆధ్వర్యముక్రింద ప్రస్తుతం పనిచేయుచున్నవారు, 900 మంది మంత్రసానులు మాత్రమే. ఈ పరిస్థితులలో ప్రసూతి వైద్యసహాయము సామాన్య ప్రజానీకానికి ఏమాత్రము అందుబాటులోనున్నదో తెలిసికొనుట సులభం. ప్రజలు, ప్రభుత్వముకూడ సహకరించి స్థానిక సంస్థలు ప్రసూతి వైద్యశాలలను, మాతా శిశు సంరక్షణాలయములను విరివిగా నిర్వహించునట్లు తోడ్పడ గలరని నమ్ముచున్నాము.

శ్రీ ఖరనామ సం॥ర జ్యేష్ఠ, ఆషాఢ మాసములు.

జూను 1951 సం॥ జూలై

16	శ	ద్వా 50 34 స్వా 26.59 రా 7.48 కూర్మజయంతి
17	ఆ	త్ర 45.4 విశా 23.55 రా 0.47 శ్రీ విద్యారణ్యగురు చరణారాధనం
18	సో	చతు 39.12 అనూ 20.4 రా 0.33 అనధ్యయనత్రయం
19	మం	○ పూ 34.54 జ్యే 15.46 రా 1.42 కృషిపూర్ణిమ, వృషభపూజ
20	బు	బ. పా 26.11 మూ 11.11 ది 7.29 ప్రతిపత్తిథిః
21	గు	ది 19.42 పూషా 6.38 ది 25.1. తిథిద్వయం.
22	శు	త 17.37 ఉషా. 2.19 ది 11.46. చతుర్థీతిథిః,
23	శ	చ 7.57 ధ 56.15 ప 49.50. ది 8.33. గణేశవ్రతం.
24	ఆ	షం 3.22 శష్యా 56.41 ది 13.42
25	సో	స 57.34 పూభా 57.52 ది 10.16
26	మం	అ 56.32 ఉభా 54.31 ది 16.8 త్రిలోచనపూజా.
27	బు	న 56.34 రే 56.15 ది 25.23
28	గు	ద 56.55 అశ్వ 59.19 రా 16.16.
29	శు	ఏ 60.6 భర 60 10 ది 24.46.
30	శ	ద్వా 60.10 భర 2.59 రా 2.58 మధ్వవైష్ణ వైకాదశి.
1	ఆ	ద్వా 7.12 కృ 7.54 రా 19.8.
2	సో	త్ర 7.1 రో 13.26 ది 28.49 మాసశివరాత్రిః
3	మం	చతు 11.21 మృ 19.21 రా 10 1.
4	బు	● అమా 15.49 రా 25.52
		ఆషాఢమాసం.
5	గు	శు. పా 20 7 పున 31.12 రా 20.34
6	శు	వి 21.1 పుష్య 36.70. త్యాజ్యాభావః, శూన్యతిథి
7	శ	త 27.16 ఆశ్లే 41.11 దివ 10.59 దుర్వారణ్యగౌరివ్రతం
8	ఆ	చ 29.40 మఘ 45.7 ది 13.3
9	సో	షం 31.11 పూఫ 47.51 ది 6.2
10	మం	ష 31.11 ఉఫ 49.10 ది 6.15 కుమారషష్ఠి అమృతయోగం.
11	బు	స 30.10. హ 49.40 ది 10.20.
12	గు	అ 27.51 చి 48.56 ది 9.25 అష్టమితిథిః
13	శు	న 24.25 స్వా 47.5 ది 2.30. తిథిద్వయం.
14	శ	ద 19.50 విశా 44.5 ది 0.27 ఏకాదశీతిథిః
15	ఆ	ఏ 14.37 అనూ 40.25 రా 21.11. సర్వేషాంశయనైకాదశి.

Printed and Published by Dr. S. Seshagiri Rao at the Lodhra Press, Kesari Kuteeram Ltd
15, Westcott Road, Royapettah, Madras. Editor : Dr. K. N. Kesari.

కేసరి రత్నత్రయము

లోధ్ర

గర్భాశయరోగనివారిణి

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్ఠ కాకుండుట, అకాలబహిష్ఠ, మైల జాస్తిగాను తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధము, సూతికావాతము, కీళ్లనొప్పులు, అరికాళ్లు అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మ వ్యాధులను కుదుర్చును. లోధ్ర స్త్రీలపాలిటి వరప్రసాదము, కల్పవృక్షము, కామధేనువు, కొంగు బంగారము, రత్నఖచిత యాభరణము, సర్వాభీష్ట ప్రదాయినియని వాడినవారు పలువిధములుగ స్తోత్రము చేయుచున్నారు.

12 ఔ. రు. 4 0-0   6 ఔ. రు. 2-2.0

అమృత

రక్తశుద్ధిద్రావకము

ఇది రక్తహీనత, మలబద్ధము, అజీర్ణము, కీళ్లనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, ముఖసంకటములు, నిస్సత్తువ, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సునొయిచ్చును. ఈ మేలైన యౌషధమువలన నెందరో యారోగ్యవంతులైనారు.

12 ఔ. రు. 4-0-0   6 ఔ. రు. 2-2-0

అర్క

సర్వజ్వరనివారిణి

ఆహార, విహార ఋతుభేద దోషంబులవలన అన్నాశయమునందు క్రిమికూటముచేరి పలువిధములైన జ్వరములు సంభవించుచున్నవి. వాతజ్వరము, పిత్తజ్వరము, కఫజ్వరము, సన్నిపాతజ్వరము, మరి యితర విషమజ్వరములను, కడుపులో ప్లీహమను జ్వరగడ్డను కుదుర్చును. ఈ ఔషధమును పసిబిడ్డలకుగూడ యివ్వవచ్చును.

1 ఔన్సు బుడ్డి రూ. 1-2-0

తపాలా ఖర్చులు ప్రత్యేకము

కేసరికుటీరం లిమిటెడ్

ఆయుర్వేద ఔషధశాల

15, వెస్టుకాట్ రోడ్డు, రాయపేట, మద్రాసు 14.

తెనుగుజిల్లాలకు, నైజాముకు ఏజంట్లు :

శీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ – సికిందరాబాదు..



Lodhra Press, Madras. 14